



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక






ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010



Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 191 మంగళవారం 19-08-2025 పేజీలు : 8 వెల :3/-



LEGAL AFFAIRS

All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## ఎవరి వ్యూహం వారిదే..

### ఇండియా కూటమి వ్యూహం అదేనా..

హస్తిన రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అధికార పార్టీ తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసకుంది.. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి బరిలోకి దించనున్నట్లు ప్రకటించింది. దీంతో సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. రం జరిగింది.. కానీ.. అనూహ్యంగా ఇండియా కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపింది. అధికార విపక్ష పార్టీలు దక్షిణాది రాష్ట్రాల నుంచి తమ అభ్యర్థులను ప్రకటించడంతో.. హస్తిన రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అధికార పార్టీ తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసకుంది.. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి బరిలోకి దించనున్నట్లు ప్రకటించింది. దీంతో సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.



- వ్యూహాత్మకంగా తెలుగు వ్యక్తి ఎంపిక..
- ఎవరి వ్యూహం వారిదే..
- చంద్రబాబుతో సాన్నిహిత్యం..
- ఎన్డీఏకు మద్దతు ప్రకటించిన టీడీపీ-జనసేన
- సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక..

బీజేపీ పార్లమెంటరీ సమావేశం అనంతరం ఎన్డీఏ తమ అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ సీనియర్ నేత.. మహారాష్ట్ర గవర్నర్, ఆర్ఎస్ఎస్ భావజాలం గల సీపీ రాధాకృష్ణన్ ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ప్రకటించింది. కాగా.. ఉప రాష్ట్రపతి ఎన్నిక అభ్యర్థి ఎంపిక విషయంలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. రాజకీయాలకు సంబంధం లేని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ఇండి కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ప్రకటనని అస్థిరపరిచేందుకు.. అలాగే.. ఇతర ప్రాంతీయ పార్టీలను ఇరుకున పెట్టడానికి తీసుకున్న చర్యగా కనిపిస్తుంది.. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ దక్షిణాది రాష్ట్రం తమిళ నాడు నుంచి ఎంపికైన తరువాత.. ఇండియా కూటమి అభ్యర్థి ఎక్కడి నుంచి ఎంపిక చేస్తారనేది.. ఉత్కంఠగా మారింది. ఈ క్రమంలో మరో తమిళుడికి


మిగితా 2లో


## టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి



**అమరావతి:** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 4 వ స్థానానికి వచ్చిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 3వ స్థానానికి రానుందని, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. ప్రతీ ఏడాది రైతులకు రూ. 20 వేలు చొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నామని, కుటుంబంలో ఎంత మందికి పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారని చెప్పారు. అందుకే మహిళ కోసం ఉచితంగా గ్యాస్


మిగితా 2లో


## మోదీ అంటే భయమా లేక భక్తా?..

- పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు
- తెలంగాణకు యూరియాను మోదీ అడ్డుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించడం లేదని ఆవేదన
- మోదీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ



**హైదరాబాద్ :** తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా


మిగితా 2లో




## సింధు జలాల ఒప్పందం

- నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ
- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ మోదీ వ్యాఖ్యలను
- తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్

**న్యూఢిల్లీ :** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు.

ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన


మిగితా 2లో


## శాంతి చర్చల్లో కీలక ముందడుగు..

## పుతిన్, జెలెన్‌స్కీ మీటింగ్‌కు ట్రంప్ యత్నం!

- పుతిన్, జెలెన్‌స్కీ మధ్య భేటీకి ట్రంప్ చొరవ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు నేరుగా ఫోన్ చేసిన ట్రంప్
- నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు దిశగా తొలి అడుగు
- వైట్‌హౌస్‌లో ఐరోపా నేతలతో ట్రంప్ కీలక సమావేశం
- ఇద్దరి భేటీ తర్వాత త్రైపాక్షిక సమావేశానికి ప్రణాళిక
- ట్రంప్‌తో 40 నిమిషాల పాటు మాట్లాడినట్లు క్రెమ్లిన్ వెల్లడి




## భారత్‌కు చైనా గుడ్ న్యూస్..

## ఎరువుల సరఫరాకు గ్రీన్ సిగ్నల్!




- ఏడాదిగా నిలిచిపోయిన ఎగుమతులపై కీలక హామీ
- రేర్ ఎర్త్ మినరల్స్, టన్నెల్ బోరింగ్ మెషీన్ల సరఫరాకు కూడా అంగీకారం
- విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీలో స్పష్టం చేసిన చైనా మంత్రి వాంగ్ యీ
- అమెరికా విధానాల వల్లే రెండు దేశాలు దగ్గరవుతున్నాయన్న విశ్లేషణలు
- సరిహద్దు అంశాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రత్యేక చర్చలు

### కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

## ఆగ్రహం

- తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను ఇవ్వడం లేదని విమర్శ
- యూరియాను తీసుకువచ్చే బాధ్యతను కేంద్రమంత్రులు తీసుకోవాలని డిమాండ్
- బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని ఆరోపణ







## భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం..

- మునిగిన రోడ్లు.. 250కిపైగా విమానాల ఆలస్యం ముంబై నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షాలు
- నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటన వందలాది విమానాల రాకపోకలు ఆలస్యం
- రైళ్ల సర్వీసులపై తీవ్ర ప్రభావం.. పలు రైళ్లు ఆలస్యం పలు ప్రాంతాలు నీట మునక

# ఎవరి వ్యూహం వారిదే..

అవకాశం ఇవ్వాలని.. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తికి ఇవ్వాలని ఇండియా కూటమిలో చర్చ జరిగింది. త్వరలో ఎన్నికలున్న తమిళనాడు, బీహార్, బెంగాల్ నుంచి అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశాలను ఇండియా కూటమి నేతలు పరిశీలించారు..

ఈ క్రమంలోనే.. అందరి నుంచి అభిప్రాయాలను తీసుకుని.. వ్యూహాత్మకంగా వ్యవహరించింది ఇండియా కూటమి.. చివరకు.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు రాష్ట్రానికి చెందిన.. రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి(79) ని ఎంపిక చేసింది. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడంతోపాటు.. పలు పార్టీల మద్దతు కూడట్టేలా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ, న్యూట్రల్‌గా ఉన్న వైసీపీ, బిఆర్ఎస్, బీజేడీ పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది ఇండియా కూటమి.. సుదర్శన్ రెడ్డికి టిడిపితో సుదీర్ఘ కాలం అనుబంధం ఉంది. 1980, 1990లలో తన న్యాయవాద జీవితంలో, ఆయన అప్పటి టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుతో సన్నిహితంగా ఉండేవారు. టిడిపికి న్యాయపరమైన, చట్టపరమైన విషయాలలో సుదర్శన్ రెడ్డి సాయం అందించారు. ఇలా ఉమ్మడి రాష్ట్రంలోని రాజకీయాలతో సుదర్శన్ రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్డీఏ మిత్రపక్షమైన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ఇప్పుడు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. టీడీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, సుదర్శన్ రెడ్డికి పార్టీతో చారిత్రాత్మక సంబంధం కారణంగా టీడీపీ ఎలా వ్యవహరిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. మరోపక్క సుదర్శన్ రెడ్డికి మద్దతు కూడగట్టడానికి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే , వంటి తటస్థ పార్టీలతో పాటుని సంప్రదిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే టీడీపీ - జనసేన ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధా కృష్ణన్‌కు అధికారికంగా మద్దతు ప్రకటించాయి.. వైసీపీ అధినేత జగన్‌తో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. బిఆర్ఎస్ తమ నిర్ణయాన్ని కేసీఆర్ కి వదిలేసింది. తెలుగు రాష్ట్రాల్లో రెడ్డి సామాజిక వర్గం కీలకం కావడం, వెంకయ్య నాయుడు తర్వాత మరో తెలుగు వాడికి ఉప రాష్ట్రపతి అయ్యే అవకాశం దక్కినట్లుగా కాంగ్రెస్ తోపాటు.. పలు ప్రతిపక్షాలు చెబుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఎవరివైపు మొగ్గు చూపుతారనేది వేచిచూడాల్సి ఉంది.

**జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.. వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.. ఉస్మానియా యూనివర్సిటీలో(1971లో) చదివారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2007 జనవరి 12న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నాలుగున్నరేళ్లు సుప్రీం కోర్టులో పని చేశారు. రిటైర్డ్ అయ్యాక.. గోవాకు మొట్టమొదటి లోకాయుక్త చైర్మన్‌గా పని చేశారు. 2024 డిసెంబర్‌లో హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్ శాశ్వత ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. 17వ భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ సెప్టెంబర్ 9న జరగనుంది.. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి.. ఇప్పటికే ఆగస్టు 7 న కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ జారి చేసింది.

ఆగస్టు 21వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంది.. ఆగస్టు 22 నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25 నామినేషన్ల ఉపసంహరణ గడువుగా ప్రకటించారు. సెప్టెంబర్ 9న పార్లమెంట్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగుతుంది.. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి

# శాంతి చర్చల్లో కీలక ముందడుగు..
# పుతిన్, జెలెన్‌స్కీ మీటింగ్‌కు ట్రంప్ యత్నం!

రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, వొలోదిమిర్ జెలెన్‌స్కీ మధ్య ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ తీసుకున్నారు.

ఇది శాంతి దిశగా వేసిన చాలా మంచి, తొలి అడుగు అని ఆయన అభివర్ణించారు. నిన్న వైట్‌హౌస్‌లో ఐరోపా దేశాల అధినేతలు, నాటో అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ట్రంప్ ఈ సంచలన విషయాన్ని వెల్లడించారు. ఈ భేటీలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, జర్మన్ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే తదితరులు పాల్గొన్నారు. ఉక్రెయిన్‌కు భద్రతా హామీలపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది.

ఈ సమావేశం ముగిసిన వెంటనే తాను నేరుగా పుతిన్‌కు ఫోన్ చేసినట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో తెలిపారు. "నేను అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశాను. పుతిన్, జెలెన్‌స్కీ మధ్య ఒక సమావేశానికి ఏర్పాట్లు ప్రారంభించాం. ఆ సమావేశం జరిగిన తర్వాత, ఇద్దరు అధ్యక్షులతో పాటు నేను కూడా పాల్గొనే త్రైపాక్షిక సమావేశం ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీకి సంబంధించిన ఏర్పాట్లను ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కో, కీవ్‌లతో కలిసి పర్యవేక్షిస్తున్నారని ట్రంప్ వివరించారు. మరోవైపు, ట్రంప్‌తో పుతిన్ 40 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడినట్లు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించాయి. రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష చర్చలు కొనసాగించేందుకు ఇద్దరు నేతలు అంగీకరించినట్లు రష్యా వార్తా సంస్థలు తెలిపాయి. ఉక్రెయిన్ సంక్షోభంపై నిరంతరం సంప్రదింపులు జరపాలని కూడా వారు నిర్ణయించుకున్నారు.

# భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం..

**ముంబై :** దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో నగరం అతలాకుతలమైంది. జనజీవనం పూర్తిగా స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై నగరానికి, శివారు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అత్యవసర సేవలు మినహా అన్ని ప్రభుత్వ, సెమీ-ప్రభుత్వ, బీఎంసీ కార్యాలయాలకు నేడు సెలవు ప్రకటించింది. ప్రైవేట్ సంస్థలు కూడా తమ ఉద్యోగులకు వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం సదుపాయం కల్పించాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని బీఎంసీ గట్టిగా సూచించింది. భారీ వర్షాల కారణంగా ముంబైలోని పాఠశాలలు, కళాశాలలకు కూడా సెలవు ప్రకటించారు. భారీ వర్షాల ప్రభావం రవాణా వ్యవస్థపై తీవ్రంగా పడింది. సెంట్రల్ రైల్వే లైన్‌లో రైళ్లు 20 నుంచి 30 నిమిషాలకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 155 విమానాలు, నగరానికి రావాల్సిన 102 విమానాలు ఆలస్యమైనట్లు ఫ్లైట్ రాడార్ డేటా వెల్లడించింది. వర్షాల కారణంగా కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందని, విమానాల రాకపోకల్లో జాప్యం జరుగుతోందని ఇండిగో సంస్థ కూడా ఓ ప్రకటనలో తెలిపింది. నగరంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అంధేరి వెస్ట్‌లోని ఎస్వీ రోడ్డులో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

సియాన్‌లోని గాంధీ మార్కెట్, దాదర్ టీటీ, ముంబై సెంట్రల్ వంటి ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వసాయిలోని మిఠాఘర్ ప్రాంతంలో వరద నీటిలో దాదాపు 200 నుంచి 400 మంది చిక్కుకున్నట్లు సమాచారం. నేటి ఉదయం 8 గంటలతో ముగిసిన 24 గంటల వ్యవధిలో విక్రోలిలో అత్యధికంగా 255.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, బైకుల్లాలో 241.0 మి.మీ., శాంతాక్రూజ్‌లో 238.2 మి.మీ. వర్షం కురిసింది.

# భారత్‌కు చైనా గుడ్ న్యూస్..
# ఎరువుల సరఫరాకు గ్రీన్ సిగ్నల్!

భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఏడాది కాలంగా నిలిపివేసిన కీలకమైన వస్తువుల సరఫరాను పునరుద్ధరించేందుకు చైనా అంగీకరించింది. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అత్యంత అవసరమైన ఎరువులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వాడే టన్నెల్ బోరింగ్ మెషీన్లు (టీబీఎం), ఆటోమొబైల్ రంగానికి అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులను తిరిగి ప్రారంభించనున్నట్టు స్పష్టం చేసింది.

భారత్ పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సోమవారం మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ హామీ ఇచ్చారు. గత నెలలో జైశంకర్ చైనా పర్యటనకు వెళ్లినప్పుడు యూరియా, ఎన్‌పీకే, డీఏపీ వంటి ఎరువులతో పాటు ఇతర కీలక వస్తువుల సరఫరా నిలిచిపోయిన విషయాన్ని లేవనెత్తారు. దీనికి సానుకూలంగా స్పందించిన చైనా, తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం ఇరు దేశాల మధ్య సంబంధాలు తిరిగి సాధారణ స్థితికి వస్తున్నాయనడానికి సంకేతంగా భావిస్తున్నారు. భారత్ తన ఎరువుల అవసరాల్లో దాదాపు 30 శాతం చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ పరిణామం మన దేశానికి ఎంతో ఊరటనిచ్చే అంశం.

ఈ భేటీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై పరోక్షంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వాషింగ్టన్ తీసుకుంటున్న నిర్ణయాలు భారత్, చైనా రెండింటినీ లక్ష్యంగా చేసుకుంటున్నాయని, ఈ అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కోవాలంటే ఇరు దేశాలు పరస్పరం చర్చించుకుంటూ దగ్గరగా మెలగడం అవసరమని ఇరుపక్షాలు అభిప్రాయపడినట్లు సమాచారం.

అయితే, జైశంకర్-వాంగ్ యీ సమావేశంలో కేవలం వాణిజ్య అంశాలపైనే దృష్టి సారించారు. సరిహద్దు వివాదాల ప్రస్తావన రాలేదు. ఈ సున్నితమైన అంశంపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేడు చైనా ప్రత్యేక ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. 3,488 కిలోమీటర్ల వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి బలగాల ఉపసంహరణే ఈ చర్చల్లో ప్రధాన అజెండాగా ఉండనుంది. తైవాన్ విషయంలో మాత్రం భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, కేవలం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల కోసమే దౌత్యపరమైన కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సాయంత్రం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కూడా భేటీ కానున్నారు.

# టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి

సిలిండర్లు అందిస్తున్నామని, టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆనాడు విజన్ 2020 లో అన్నానని, తాను ఆ రోజు ఏం చెప్పానో ఇప్పుడు అది జరుగుతోందని అన్నారు. ఇప్పుడు విజన్ 2047 అంటున్నానని, 2047 పెద్ద దూరం లేదని, 22 ఏళ్లు మాత్రమే ఉందని తెలిపారు. ఒకప్పుడు తాను సెల్ ఫోన్ అంటే చాలా మంది ఎగతాళి చేశారని, ఇప్పుడు సెల్ ఫోన్ లేకపోతే ఉండలేని పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మోదీ అంటే భయమా లేక భక్తా?..

ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు.

రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోదీ, కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో వేదికగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని, బిసి రిజర్వేషన్లలో మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని సూచించారు. అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ముస్లింలకు బిసి రిజర్వేషన్లను మోడీ తొలగించగలరా అని ప్రశ్నించారు. ముస్లిం వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బిసి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

# సింధు జలాల ఒప్పందం

అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు. ఉపరాష్ట్రపతి పవికి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాక.. ఆ పదవిలో ఎవరు భర్తీ చేస్తారన విషయంలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఎన్డిఎ.. మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తున్న సిపి రాధాకృష్ణన్‌ను తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది.

అయితే తాజాగా ప్రధాని మోదీ (%ావీ వీశీఐఱ%) రాధాకృష్ణను ఉప రాష్ట్రపతిగా చేసేందుకు ప్రతిపక్షాలు మద్ధతు ఇవ్వాలని కోరారు. ఎన్నిక లేకుండా ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు అన్ని ప్రతిపక్షపార్టీలు సహకరించాలని మోదీ కోరికనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డిఎ ఎంపిల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను మ్మోదీ ఎంపిలకు పరిచయం చేశారు. ఆనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రులు సన్మానించారు.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై
# టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ యూరియాను రాష్ట్రానికి తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఇక్కడ ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విషయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూరియా కోసం కేంద్రానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు లోపాయికారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మహేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ..యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం (%ఖీశీతీ బతీఱ%) సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లో లోపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అబాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# ప్రతి పది మంది భారతీయ మహిళల్లో ఆరుగురు ప్రమాదంలో..!
# అనీమియా పెరుగుతుండడంపై నిపుణుల ఆందోళన..!

**ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవిధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.**

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.




**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ 12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి.

ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మాంసాహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత




ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

# పంట పొలాల్లోకి భారీగా చేరిన వర్షపు నీరు రైతులు ఆందోళన







**కొల్లిపర ఆగస్టు 19 (లక్ష్యం న్యూస్) :** మండలంలోని కృష్ణానది కరకట్ట పరివాహక ప్రాంతంలోని మెట్ట పొలాల్లోకి వర్షపు నీరు భారీగా చేరింది. పసుపు, అరటి, కంద, జామ, తోటల్లోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో మూడు రోజులు వర్షాలు పడతాయి అని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది. రైతుల పంట పొలాల్లో ఉన్న నీటిని త్వరగా బయటకి పంపించే ఏర్పాటు చేయాలి అని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి సూచించారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో స్వామివారి ఊరేగింపు





**తెనాలి ఆగస్ట్19(లక్ష్యం న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ ప్రబోనంద యోగేశ్వరుల ఆశీస్సులతో త్రైత సిద్ధాంతము ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భముగా మంగళవారం స్థానిక పాండురంగపేట లోని శుభోదయ కల్యాణ మండపము నందు గురుపూజ, సత్సంగము, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు కోలాటాల మధ్య పురవీధులలో స్వామి వారి పల్లకి ఊరేగింపుసాగింది. ఈ కార్యక్రమాన్ని రౌతు శ్రీనివాస రావు,టి.వి. కృష్ణారావు, బ్యాంకు శ్రీను, రామకృష్ణ,శివ లింగం నాయక్, పరిమళ శ్రీదేవి, రేణుక,దిల్షా పర్యవేక్షించారు.

# ఐటీ, విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు

## - రైతులకు యూరియా సమస్యను పరిష్కరించిన మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది





**మంగళగిరి ఆగస్టు 19 ( లక్ష్యం న్యూస్) :** మంగళగిరి పరిసర ప్రాంతాల రైతులు యూరియా కొరత వలన ఇబ్బందులు పడుతున్నామని పంటలు కీలక దశలో ఉన్న ఈ సమయంలో యూరియా అందుబాటులో లేకపోవడం వలన రైతులు నేరుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు.. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ దృష్టికి చేరగానే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి అవసరమైన యూరియా సరఫరా జరగేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం లారీ ద్వారా యూరియాను తెప్పించి రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలకు ఎప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ అవసరాల విషయంలో ఎటువంటి సమస్య వున్న ఐటీ ,విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరిస్తాం అని కిరణ్ చంద్ రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లో మండల వ్యవసాయ అధికారీ శైలజ, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, పత్రా శ్రీనివాసరావు, జాలాది సందీప్,బొర్రా శ్రీకాంత్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు

# మంత్రి నారా లోకేష్ మరోసారి ఆర్థిక సాయం

- కోస్టారీకాలోని వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనేందుకు ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.2.50 లక్షల అందజేత
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారిణి సాదియా కుటుంబ సభ్యులు



**మంగళగిరి ఆగస్టు 19 (లక్ష్యం న్యూస్) :** మంగళగిరి టౌన్ : రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.2.50 లక్షలు అందజేశారు. నార్త్ అమెరికాలోని కోస్తారియాలో ఈ నెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయం చేయాలని మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. మంగళవారం ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.2.50 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే రూ.2.50 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాదియా అల్మాస్ మాట్లాడుతూ నన్న ఎంతో ప్రోత్సహిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మంత్రి నారా లోకేష్ గతంలో కూడా రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించినట్లు తెలిపారు. టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. కోస్తారియాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహించడంతో పాటు కిట్స్ పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**తెనాలి ఆగస్ట్19(లక్ష్యం న్యూస్) :** కొల్లిపర మండలంలోని కుంచ వరం గ్రామం నందు శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం యాగ శాలలో హోమాధి కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. 20వ తేదీన శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భ ంగా విశేషంగా పూజాది కార్యక్రమాలు, హోమాలు జరిగాయి. ఈ హోమాది కార్యక్రమాన్ని తన్నీరు శ్రీనివాసరావు, నాగమల్లీశ్వరి, దంపతులు,పసుపులేటి మాణిక్యారావు సావిత్రి దంపతులు, వెలివల నాగరాజు దంపతులు, మురళి మనోహర్ దంపతులు నిర్వహించారు. కుంచవరం, పరిసర గ్రామ ప్రజలు వారాహి అమ్మవారి విగ్రహ ప్రతి ష్టా మహోత్సవ వేడుకల్లో పాల్గొని వారాహి అమ్మవారికి బిందెలతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమాలు యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య ఆధ్వర్యంలో విశేషంగా జరిగాయి. విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు కన్నెగంటి పిచ్చయ్య 85వ పుట్టినరోజు సందర్భంగా మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్ శిష్య బృందం ఆశీర్వచనాన్ని అందజేశారు. కాగ 20 తేదీన జరిగే అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని దేవస్థాన కమిటీ తెలియజేసింది.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుపై నాయీ బ్రాహ్మణులు హర్షం

## నాయీబ్రహ్మణ కమ్యూనిటీ హాలు నుంచి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం వరకు కృతజ్ఞత ర్యాలీ



**మంగళగిరి ఆగస్టు 19 ( లక్ష్యం న్యూస్) :** నాయి బ్రహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి మంగళగిరి నియోజకవర్గ నాయి బ్రహ్మణ సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం మంగళగిరి పట్టణంలోని నాయీ బ్రహ్మణ కమ్యూనిటీ హాలు నుంచి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం వరకు నాయీ బ్రహ్మణులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. నాయీ బ్రహ్మణులకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృత్తి ఆధారిత వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా కల్లుగీత కార్మికులు, నాయీ బ్రాహ్మణులు, చేనేత కార్మికుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఎండోమెంట్ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న వారికి నెలవారీ వేతనాన్ని 25,000 రూపాయలకు పెంచడం వంటి చర్యలతో నాయి బ్రాహ్మణుల జీవితాలలో వెలుగు నింపారని తెలిపారు. బీసీలకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు, నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నా సూపర్ సిక్స్ తో పాటు అన్ని పథకాలను 100 శాతం అమలు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ. 20 వేల నుంచి 25 వేలకు పెంచడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి దేవాదాయ శాఖ జీవో నెంబర్ 130 ఇప్పటికే ఉత్తర్వులు విడుదల చేసినట్లు చెప్పారు. 6 %ా% కేటగిరి దేవాలయాల్లో కేశఖండన చేస్తున్న 44 దేవాలయాలకు ఈ జీవో అమలు కానుందన్నారు. అన్ని దేవాలయల్లో నియమించే కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే డోలు -సన్నాయి వాయించే దేవాలయాల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని సర్క్యులర్ కూడా జారీ చేసినట్లు తెలిపారు. మొదటి నుంచి మంత్రి నారా లోకేష్ నాయీ బ్రహ్మణుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో నాయీ బ్రహ్మణులకు సొంత నిధులతో 200 సెలూన్ కూర్చీలు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, వల్లూరి శివయ్య, ఆకునూరి ఉమామహేశ్వరరావు, తెంపల్లి దుర్గారావు, కొక్కిరిపాటి పూర్ణచంద్రరావు, ఊట్ల దుర్గమల్లేశ్వరి, వాకా మాధవ రావు, పందేటి తిరుపతయ్య, ఆకునూరి కరుణా తదితరులు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్‌లకు

# ధరఖాస్తులు ఆహ్వానం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల కాల పరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సు దారులకు ఆహ్వానిస్తూ నూతన పాలసీ ప్రకటించిందని, ఇందులో భాగంగా మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో నాలుగు బార్ అండ్ రెస్టారెంట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ విడుదల చేసినట్లు నరసరావుపేట జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కె.మణికంఠ ఒక ప్రకటనలో తెలియపరిచారు. 2025 సెప్టెంబర్ 1వ తారీకు నుంచి 2028 ఆగస్టు 31 వరకు మూడు సంవత్సరాల కాల పరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సు దారులకు ఆహ్వానించారు. ఒక్కో దరఖాస్తు రూ. 5 లక్షలు చెల్లించి, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానములో దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. మాచర్ల మున్సిపాలిటీ బార్ అండ్ రెస్టారెంట్ కు మొదటి సంవత్సరం లైసెన్స్ ఫీజు రూ. 55 లక్షలు, అలాగే తదుపరి 2026-27 ఏడాదికి రూ. 60,50,000 లైసెన్సు ఫీజు 2027-28 ఏడాదికి రూ. 66,55,000 లైసెన్సు ఫీజు చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. బార్ అండ్ రెస్టారెంట్ కొరకు దరఖాస్తు సమర్పించే ఔత్సాహికులు ఈ నెల 26 తారీకు సాయంత్రం 05:00 గంటల లోపు దరఖాస్తులు అందివ్వాలని, పలనాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నరసరావుపేట వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు సమర్పించవచ్చునన్నారు.
దరఖాస్తులు సమర్పించడంలో ఏదైనా సందేహాలు ఉన్నయెడల కౌంటర్లలో ఉన్న అధికారులను సంప్రదించి సందేహాలు నివృతి చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 28 వ తారీకు నరసరావుపేట జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన దరఖాస్తులు ఎంపిక చేయడం జరుగుందని మాచర్ల ఎక్సైజ్ సీఐ వెంకటరమణ మీడియాకు తెలిపారు.

# కమీషనర్‌కు ఘన సన్మానం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబును మంగళవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ డి.వేణుబాబు మాట్లాడుతూ తోటి అధికారులు, సిబ్బంది, కార్మికులు సమిష్టి కృషి ఫలితంగా తనకు ఈ అవార్డు వచ్చినట్లు చెప్పారు.
ప్రజలకు మరింత మేల్కైన సేవలు అందిస్తామని చెప్పారు. అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం పురపాలక సంఘ రెవిన్యూ సిబ్బంది, ఆర్.ఓ, ఆర్.ఐ లు పాల్గొన్నారు.






# సిపిఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్య ఎన్నిక

**మంగళగిరి ఆగస్టు 19 ( లక్ష్యం న్యూస్) :** సిపిఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ప్రజల హక్కులను కాపాడుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమానికి విరుద్ధంగా, కార్పొరేట్ అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఖండించారు.ప్రజా సమస్యలను విస్మరిస్తూ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల కష్టాలకు పరిష్కారం చూపకుండా కేంద్రం ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటోందని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ పార్టీ ప్రజలతో కలసి, ఉద్యమాలతో ప్రభుత్వాలను ప్రశ్నిస్తుందని స్పష్టం చేశారు.ప్రజా పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమని చెబుతూ, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు కలిసి పోరాడితేనే బలపడుతుం దని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. చిన్ని తిరుపతయ్య తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగుతానని అన్నారు.

# ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవం



**తెనాలి ఆగస్ట్19(లక్ష్యం న్యూస్) :** స్థానిక గాంధీనగర్‌లోని సిపిఐ ఆఫీస్ వద్ద మంగళవారం విడియో గ్రాఫర్స్ అండ్ ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ చేతుల మీదుగా సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిధిగా పాల్గొన్న తహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, టెక్నాలజీకి అనుగుణంగా ప్రతీ ఒక్క ఫోటోగ్రాఫర్ ముందుకు సాగాలని అన్నారు. తెనాలిలో ఉన్న ఫోటోగ్రఫీ కి సంభందించిన సంఘాలు ఎన్ని ఉన్నా అందరూ కలసి మెలసి ఉండాలని, సభ్యులకు అన్ని వేళలా సంఘాలు ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. సమాజంలో మంచిని చూపించే విధంగా బాధ్యత కలిగిన వ్యక్తిగా ఫోటోగ్రఫర్ ఉండాలని బాగా చదువుకొని ఉద్యోగాలు రాలేదని ప్రభుత్వంపై వ్యతిరేకంగా వ్యవహరించకుండా స్వయం ఉపాధిగా ఫోటోగ్రఫీని ఎంచుకొని స్వశక్తి తో సమాజంలో గౌరవంగా జీవనం కొనసాగిస్తున్న ఫోటోగ్రఫర్ లను అబినందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో గ్రాఫర్స్ అండ్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కూరపాటి రవికుమార్ , ధరణికోట శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షులు సుద్ధపల్లి సాంబశివరావు, కార్యదర్శి వి.ఎస్ మణి కాంత్(బాబి), చంద్రశేఖర్, సునీల్ సందీప్, కుర్రా అంక మహేష్, సిద్దుల సాయినాథ్, కోకాటి నాగేశ్వరరావు, గిరిధర్, మణి సుబ్రమణ్యం, మురళి, రామరాజు తదితర కార్యవర్గ సభ్యులు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి వార్డులోని రోగులకు పండ్లుబ్రెడ్ లు పంపిణీ చేశారు.

# కళ్లు చూడలేనిది కెమెరా కళ్ళతో ఫోటోగ్రాఫర్ చూపుతాడు..

- లోక్ జనశక్తి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం..
- సీనియర్ ఫోటో గ్రాఫర్లను సన్మానించిన పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్..



**సత్తెనపల్లి,ఆగస్ట్ 19(లక్ష్యం న్యూస్):** మనిషి మూడో కన్ను కెమెరా.. రెండు కళ్ళు చూడలేని ప్రకృతి అందాలు, సామాన్యులు, అణగారిన వర్గాల పోరాటాలు భిన్నమైన సాంస్కృతిక అంశాలను కెమెరా కళ్ళు ద్వారా ఫోటోగ్రాఫర్ చూపిస్తాడని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పలువురు ఫోటోగ్రాఫర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికత లో భాగంగా ఏఐ టెక్నాలజీ అరచేతిలో ఇమిడిపోయే ఫోన్ వచ్చినప్పటికీ ఫోటోగ్రఫీకి ఆదరణ ఎక్కడా తగ్గలేదని చెప్పారు. కెమెరాకి ముసుగు వేసి తీసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోల నుంచి డిజిటల్ ఫోటోలు వరకు ఇదే రంగంలో కొనసాగించడమే ఇందుకు ఉదాహరణ పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ఈ రంగం పై ప్రోత్సాహమందిస్తూ ఫోటోగ్రాఫర్లు ఉన్నతికి దోహదపడాలని ఆయన సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణలు కూడా ఫోటోగ్రాఫర్ల ఉన్నతకి తమ వంతు అండగా ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు బిట్రా వేదాద్రి, గ్రంధి కోటేశ్వరరావు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతక్రింది సాంబశివరావులను పార్టీ పల్నాడు అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహంకాళి వెంకట్రావ్, మారెళ్ళ చిరంజీవి, బిట్ర నారాయణ, చింతగింజల శ్రీనివాసరావు, షేక్ సుభాని, శ్రీనివాసరావు, మణికంఠ, రాయల్ స్టూడియో సాగర్, కొరవండి రాబర్ట్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న. కమిషనర్



**పొన్నూరు ఆగస్టు 19( లక్ష్యం న్యూస్ ) :** ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్కరించుకొని పొన్నూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . అమ్మ సేవా నిలయం నందలి వృద్ధులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్థానిక పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు ఫోటో కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేయడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ జిలాని అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ ల అవసరం ఆవశ్యకత ఉన్నదన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు అప్డేట్ అవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అసోసియేషన్ సభ్యుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అధ్యక్షులు మొహమ్మద్ జిలాని మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న వారు మారుతున్న టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మరింత అభివృద్ధి వైపు ముందుకు సాగాలన్నారు. సభ్యుల అభ్యున్నతి కోసం వర్క్ షాప్ లు నిర్వహించడం ద్వారా వృత్తిలో నైపుణ్యాలను ఉనికిపుచ్చుకోవాలన్నారు. కార్యదర్శి డిబిజి తిలక్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి ఎంతో గొప్ప కళ అని ఇటువంటి వృత్తిలో కొనసాగటం గొప్ప విషయం అన్నారు .

ప్రతి సభ్యులు మంచి దృక్పథంతో ముందుకు సాగడం ద్వారా అభివృద్ధి సాధ్యమన్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం వర్క్ షాపుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు వృత్తిలో ప్రత్యేకత ద్వారా కస్టమర్లను మెప్పించవచ్చు అన్నారు. అప్పుడే మన మనుగడ సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు చేతుల మీదుగా ఘన సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిబిజీ తిలక్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సిసి సాంబయ్య, జి సుధీర్, బి రవి, గేరా చంటి, నరసింహారావు, వెంకట్ బి .రామాంజనేయులు, వెంగళరెడ్డి ,నాగార్జున, బాలరాజు, చింతలపూడి శీను ,కిషోర్, బుజ్జి ,ఆంజనేయులు ,గుల్జార్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలింకో వారిచే ఉచిత ఎయిడ్స్ అండ్ అప్లియాన్సెస్ ఉచిత నిర్ధారణ శిబిరం






**సత్తెనపల్లి,ఆగస్ట్ 19(లక్ష్యం న్యూస్):** స్థానిక హై స్కూల్ సుగాలి కాలనీ నందు సత్తెనపల్లి నియోజకవర్గం లోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కొరకు అలింకో వారిచే ఎయిడ్స్ అండ్ అప్లియాన్సెస్ కొరకు ఉచిత నిర్ధారణ శిబిరమును విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష పలనాడు జిల్లా వారిచే ఉచిత పరికరముల నిర్ధారణ శిబిరమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సత్తెనపల్లి నియోజ కవర్గంలోని ప్రత్యేక అవసరాలు గలిగిన పిల్లలు ఇంటలెక్చువల్ డిజేబులిటీ హియరింగ్ ఇంపైర్డ,విజువల్ ఇంపైర్డ్, ఆటిజం సంబంధించిన పిల్లలు హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంనకు అలింకో బెంగళూరు నుండి డాక్టర్స్ హాజరై ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ఉపకరణములను నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయము ఎనిమిదిన్నర గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగటం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుండి ఏఎంఓఎన్ పూర్ణచంద్ర రావు గారు మరియు సమగ్ర శిక్ష నుండి ఐ ఈ డి కోఆర్డినేటర్ సెల్వ రాజుగారు సత్తెనపల్లి స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు గారు మరియు ఎంఈఓ 2 రాఘవేంద్ర రావు గారు వెంగళ్ రెడ్డి నగర్ హెచ్ఎం గారు సాయి ప్రసాద్ గారు స్థానిక భవిత కేంద్రం ఐ ఈ ఆర్పిలు ఏవి శ్రీనివాస్, కె విజయ కుమారి గారు స్థానిక హై స్కూల్ హెచ్ఎం సుగాలి వారు మరియు కాన్వెన్సీ లోని ఐఆర్పిలు మరియు స్పెషల్ ఎడ్యుకేటర్స్ స్కూల్ అసిస్టెంట్లు మరియు కూటమి నాయకులు కోమటినేని శ్రీనివాసరావు కంబాల వెంకటేశ్వరరావు తవిటి భన్నారాయణ గారు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ స్థానిక భవితా కేంద్రంలో స్పీచ్ తెరపి ఫిజియోథెరపీ స్పెషల్ ఎడ్యుకేషన్ అందించడం జరుగుతున్నదని అంతేకాకుండా భవితా కేంద్రమునకు హాజరయ్యేటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అలవెన్సెస్ ఇవ్వడం జరుగుతున్నదని ఈ భవితా కేంద్రంలోని సేవలను స్థానిక సత్తెనపల్లి రూరల్ మరియు అర్బన్ పిల్లలు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా స్థానిక హై స్కూల్ సుగాలి నందు ఆటిజం పిల్లలకు ప్రత్యేకమైన కేంద్రమును ప్రభుత్వం వారు ఏర్పాటు చేయుటకు గాను సంసిద్ధంగా ఉన్నారని ఆటిజం పిల్లలు మరియు హైపర్ హైపర్ యాక్టివ్ అటెన్షన్ డెఫిసిట్ పిల్లలు ఈ కేంద్రమును వినియోగించుకో వాలని తెలియజేయడం జరిగింది నిర్ధారణ శిబిరం నందు ఉపకరణములను త్వరలోనే ప్రభుత్వం వారు అందిస్తారని అతిధులు తెలియజేయడం జరిగిందియూనిక్ డిజేబులిటీ ఐడెంటిటీ కార్డ్ ను ఆన్లైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు 120 మందికి పైగా హాజరైనారు.వచ్చిన ప్రతివారికి భోజనం వసతి కల్పించడం జరిగింది. మరియు టీ స్నాక్స్ కూడా ఇవ్వటం జరిగింది.

# వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న మహిళ






**గుంటూరు జిల్లా, తాడేపల్లి (లక్ష్యం న్యూస్) :** నులకపేటకు చెందిన పూజారి భార్య కృష్ణ ప్రియ సెల్ఫీ సూసైడ్ కేసులో నిందితులను అరెస్ట్ చేసి మీడియా ఎదుట ప్రవేశ పెట్టిన తాడేపల్లి పోలీసులు. మూడు రోజుల క్రితం విజయవాడకు చెందిన వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తాళలేక పూజారి భార్య యలకల మందు తాగి సూసైడ్ చేసుకున్న కృష్ణప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి. విజయవాడకు చెందిన ఐదుగురు వ్యక్తులు వడ్డీలు పేరుతో వేదించడంతోనే తాను చనిపోతున్నానని సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేసిన కృష్ణ ప్రియ కేసు నమోదు చేసి 5 గురిని అరెస్టు చేసి ముద్దాయిలను కోర్టు కు హాజరు పరిచిన తాడేపల్లి పోలీసులు.

# నేడు ప్రపంచ దోమల దినోత్సవం




**తెనాలి ఆగస్ట్19(లక్ష్యం న్యూస్) :** ప్రపంచ దోమల దినోత్సవానికి పురస్కరించుకొని బుధవారం జరగనున్న కార్యక్రమానికి మంగళవారం మున్సిపల్ కమిషనర్ వల్లూరి మహాలక్ష్మీపతిరావు బ్యానర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్అధికారి శ్రీకంఠఉమాకాంత్,ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్ర మౌళి,శానిటరీఇన్స్పెక్టర్ అనుపమతదితరులు పాల్గొన్నారు.

# పీ-4తో పేదరికంపై విజయం

- ఇది చరిత్రలో మైలురాయి
- మంగళగిరిలో పీ-4 ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు ఆగస్టు 19 లక్ష్యం ప్రతినిధి :** పీ-4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని జయిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళగిరిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ-4 కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతికి మార్గదర్శికులు చేయూత అందించాలని పిలుపునిచ్చారు.దేశ చరిత్రలోనే పీ-4 ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో ఇప్పటివరకు చేపట్టలేదని, అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు.

# ఫోటోగ్రాఫర్లకు సన్మానం




**తెనాలి ఆగస్ట్19(లక్ష్యం న్యూస్) :** వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో మంగళవారం రోటరీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తెనాలిలోని ఫోటోగ్రాఫర్ల కోకటి నాగేశ్వరరావు, బిరుదు రాజు విజయరాజు, కన్నిగంటి మధు, తుళ్ళిమిల్లి చంటి లకు ఘన సన్మానం జరిగింది, ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పాల్గొని ఫోటోగ్రఫీ ప్రాముఖ్యత మరియు ఫోటోగ్రఫీ వల్ల లాభాలు తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, క్లబ్ సభ్యులు, సన్మాన గ్రహితుల అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రైతు ద్రోహి జగన్ రెడ్డి

## ఎమ్మెల్యే జూలకంటి ఫైర్

**మాచర్ల: ఆగస్టు 19 మంగళవారం (లక్ష్యం న్యూస్) :** రైతు ద్రోహి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వినుకొండ వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు సభలో వైసీపీ పాలనలో రైతులు పడిన కష్టాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక ఉన్నతి కోసం ఆనాడు టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమం పథకాలకు శ్రీకారం చుడితే.., వాటిని వైసీపీ పాలనలో సైకో జగన్ రెడ్డి రద్దు చేశారని తూర్పాన పట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రైతుల ఉన్నతి కోసం గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాలన్నింటిని పునరుద్ధరించడమే కాకుండా అంతకు మించిన సంక్షేమాన్ని అమలు చేస్తుందని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయానికి వేల కోట్లు రూపాయలను కేటాయించి, నిధులను ఖర్చు చేస్తోందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర రైతాంగానికి ఖరీఫ్ లో పెట్టుబడి సాయం అందించి, కూటమి ప్రభుత్వం ఆదుకుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రానున్న రోజుల్లో రైతులను లక్షాదికారులుగా మార్చేలా అనేక పథకాలు కార్యరూపం దాల్చుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పలువురు ఎమ్మెల్యే, అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఈనెల 30వ తేదీ సంచార జాతుల సదస్సును జయప్రదం చేయండి..



**చిలకలూరిపేట ఆగస్టు 19 (లక్ష్యం న్యూస్) :** చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు జరిగిన పత్రిక సమావేశంలో రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ సంచార జాతుల దినోత్సవం గా జరగనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ముందుగా ఈనెల 30వ తేదీ స్ఫూర్తి అనే కార్యక్రమం ద్వారా సంచార జాతుల సదస్సును రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో నిర్వహిస్తున్నారు కావున పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంచార జాతుల సోదరులందరూ భారీ ఎత్తున తరలి రావాల్సిందిగా కోరారు సంచార జాతుల వారు స్వాతంత్ర సమయంలో అనేక రకాలుగా బానిసత్వం పై బ్రిటిష్ వారిపై పోరాడారని మనకు స్వతంత్రం వచ్చే విషయంలో వీరి పాత్ర గణనీయమైనదని మీరు ఒక ప్రాంతం నుంచి ఒక ప్రాంతానికి సంచరిస్తూ స్వతంత్ర పోరాట సమయంలో ఒక ప్రదేశం నుండి ఒక ప్రదేశానికి స్వతంత్ర పోరాటం గురించి వివరిస్తూ విశేష సేవలు చేశారని అలాంటి సంచార జాతుల వారు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారని కనీసం వారికి విద్య గృహ సదుపాయాలు రేషన్ కార్డులు కూడా కరువయ్యావని కనీస గుర్తింపు కూడా లేదని గ్రహించిన నరేంద్ర మోడీ సంచార జాతులకు ఒక బోర్డు ఏర్పాటు చేసి దానికి 200 కోట్ల రూపాయలు నిధులు కూడా కేటాయించారని తెలియజేశారు అట్టడుగున ఉన్న సంచార జాతుల వారిని వారి సమస్యలను తెలుసుకుని గుర్తించి వారిని జనజీవన స్రవంతిలో వారికి కూడా తగన గుర్తింపు ఇచ్చే విధంగా భారతీయ జనతా పార్టీ ఈనెల 30వ తేదీ బహిరంగ సదస్సును విజయవాడ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సంచార జాతుల కుల పెద్దలను కలిసి వారి సదస్సుకు ఆహ్వానించి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్ పట్టణ ఓ బి సి అధ్యక్షులు కుప్పం కళ్యాణదుర్గారావు ఓబీసీ నాయకులు గుమ్మా బాలకృష్ణ ఊటికొండ నాగేశ్వరరావు జోలాపురం వెంకటరాయుడు ముద్దపాటి సుబ్బారావు మరియు పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.



**గుంటూరు, 19 ఆగష్టు (లక్ష్యం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు ఈ నెల 20 వ తేది మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ నందు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ( ఆర్ టీ ఐ ఎచ్ ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న దృష్ట్యా అందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు పెందుర్తి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ప్లానింగ్ శాఖ అనంత శంకర రావు, ఎండి , ఇన్నోవేషన్ సొసైటి సీఈఓ ఏ.సూర్య తేజ , సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా , సిఎంఓ కార్యాలయ అధికారి ఇక్బాల్ సాహెబ్ తో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సీటింగ్ , సభా స్థలి , పీఏ సిస్టమ్ ఏర్పాట్లు , మీడియా గ్యాలరీ , వాహనాల పార్కింగ్ , స్టాల్స్ ఏర్పాట్లు , పీఏ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విద్యార్ధులు ప్రత్యక్షంగా వీక్షించేలా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే కంపెనీలు రూపొందించిన రోబో ను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో యంటీయంసీ కమిషనర్ అలీం బాషా, మంగళగిరి , కాకుమాను , పొన్నూరు తహసిల్దార్లు కే. దినేష్ రాఘవ, వెంకట స్వామి , జియా ఉల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యాభవన్‌లో గణేష్ ఉత్సవ సమితి లోగో ఆవిష్కరణ



**గుంటూరు ఆగస్టు 19( లక్ష్యం న్యూస్) :** గణేష్ ఉత్సవాల నుంచే స్వాతంత్ర్య ఉద్యమం మొదలైందని జిల్లా గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు రామచంద్ర రాజు వెల్లడించారు. భారతీయ విద్యాభవన్ లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర రాజు, జిల్లా అధ్యక్షులు మదన్ పురోహిత్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ లక్ష్మీపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఈగణేష్ ఉత్సవ సమితి పనిచేస్తుందని తెలిపారు. నగరంలో గణేష్ మంటపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా ఈ జిల్లా సమితిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాల్లో సంప్రదాయ వస్త్రాలు ధరించి, దైవత్వం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ట్రాఫిక్ కు అడ్డంకులు లేకుండా మంటపాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా గణేష్ ఉత్సవ సమితి లోగోను ఆవిష్కరించి, కరపత్రాలను విడుదల చేసారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో శబ్ద కాలుష్యం లేకుండా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ప్రభుత్వం వారు కూడా మండపాలలో ఏర్పాటు విషయంలో సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మదన్ పురోహిత్ జిల్లా ఉపాధ్యక్షులు హరిహర రాయల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నలూరి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు కంచర్ల ఆంజనేయులు, బఫెన్ మావ్య, నంబూరి సుబ్బారావు, తాడికొండ సాయికుమార్, మల్లా శివకృష్ణ, రవి శ్రీనివాస్, కాకాని పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం

- వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభత్రావాభానికి గురి చేస్తున్నారు
- ఏపీ బ్రాండ్ ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు
- శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ జరుగుతోంది
- రాష్ట్ర హెూంశాఖామంత్రి వంగలపూడి అనిత



**అమరావతి :** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభధ్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హెూం మంత్రి అనిత విమర్శించారు. ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, నేతన్నలకు, నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్,స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు.

అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు.ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు.

**శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం**

**- ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు : మంత్రి అనిత**

పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హెూంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నామని తెలిపారు.

# బెల్లాన్ని రోజూ దీనితో కలిపి తినండి.. ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి..





పసుపును మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. పసుపు వల్ల వంటలకు చక్కని రుచి, రంగు వస్తాయి. అలాగే బెల్లాన్ని కూడా మనం ఉపయోగిస్తుంటాం. దీన్ని స్వీట్ల తయారీలో వాడుతుంటారు. అయితే మీకు తెలుసా.. పసుపు, బెల్లం మిశ్రమం ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, బెల్లం రెండింటిలోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. కనుక ఈ రెండింటినీక కలిపి తింటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అలాగే శరీరానికి పోషకాలు కూడా లభిస్తాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రోగాలు రాకుండా చూస్తాయి.

**రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు..**

పసుపు, బెల్లం మిశ్రమాన్ని తినడం వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ మిశ్రమంలో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉండడంతోపాటు యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఈ మిశ్రమంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతాయి. ఈ మిశ్రమంలో ఐరన్, జింక్ వంటి మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర సహజసిద్ధమైన రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. అలాగే జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు.

**జీర్ణ వ్యవస్థకు..**

ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉండడం వల్ల గొంతు నొప్పికి సైతం పనిచేస్తుంది. గొంతులో గరగర, గొంతు నొప్పి, మంట వంటి గొంతు సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ మిశ్రమం శ్వాసకోశ వ్యవస్థను శుభ్రం చేస్తుంది. దీంతో కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు తగ్గిపోతుంది. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల అనేక జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి అసిడిటీని తగ్గించడంతోపాటు మలబద్దకం నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా కిడ్నీలు, లివర్ క్లీన్ అవుతాయి. శరీరం డిటాక్స్ అయి ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

**నొప్పులు, వాపులకు..**

బెల్లం, పసుపు మిశ్రమం సంక్లిష్టమైన పిండి పదార్థాలను కలిగి ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే శరీరానికి నిరంతరం శక్తి లభిస్తుంది. ఉదయం తింటే రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట ఉండవు.

ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక దీన్ని రోజూ తింటే కీళ్లు, మోకాళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చలి వాతావరణంలో ఈ నొప్పులు అధికంగా ఉంటాయి కనుక ఇలాంటి వాతావరణంలో ఈ మిశ్రమాన్ని తింటే ఫలితం ఉంటుంది. అలాగే కండరాల నొప్పులు సైతం తగ్గిపోతాయి. చలి వాతావరణంలో శరీరం వేడిగా ఉండేందుకు బెల్లం, పసుపు మిశ్రమాన్ని తింటుండాలి.

దీన్ని తింటే రక్త శుద్ధి జరుగుతుంది. రక్తం సహజసిద్ధంగా శుభ్రంగా మారుతుంది. రక్తంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పసుపు, బెల్లం మిశ్రమం మనకు అనేక రకాలుగా మేలు చేస్తుంది.

# ఆరుద్ర నక్షత్రం.. శ్రీశైలంలో నేత్రపర్వంగా స్వర్ణ రథోత్సవం..



**శ్రీశైలం :** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వర్షం నేపథ్యంలో ఆలయం ఎదుటన గంగాధర మండపం చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా మంగళవారం వేకువజామున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్వర్ణరథోత్సవానికి ముందు అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. ఆ తర్వాత రథంపై కొలువుదీరిన శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు చేశారు. ఆ తర్వాత రథత్సవం జరిపించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో ఎం శ్రీనివాసరావుతో పాటు ఆలయ ఏఈవో ఎం హరిదాస్, అర్చకులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# చేపలపెంపకానికి అనువైన జాతులు, వాటి యొక్క ప్రాముఖ్యత







ఇరు తెలుగురాష్ట్రాల్లోని గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజికాభివృద్ధికి "సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి" ప్రాముఖ్యమైనదిగా భావించింది ప్రభుత్వం. దీనికి మత్స్యరంగాభివృద్ధి యొక్క పాత్ర ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు ఐదులక్షల హెక్టార్ల పైబడివున్న నీటి విస్తీర్ణం మనదేశంలో అత్యధిక నీటి వనరులన్న రాష్ట్రాలలో తెలంగాణారాష్ట్రం ప్రస్తుతము మూడవస్థానంలో ఉన్నప్పటికీ ఆశించినంత ఉత్పత్తిని సాధించలేకపోతున్నాము.ప్రపంచ దేశాలలో మానవ ఆహార పోషక విలువల కొరతను అధిగమించడానికి అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం మత్స్యరంగం కావున మనప్రభుత్వం ఈ మత్స్యరంగాన్ని గుర్తించి దశ మరియు దిశను నిర్దేశించి, ఉపాధి కల్పనతోపాటు, అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి అందించి తనద్కెన పాత్ర రాష్ట్ర స్థూలఉత్పత్తిలో పోషిస్తూ ఉన్న నీటివనరుల ద్వారా అధిక మొత్తంలో ఉత్పత్తి సాధిస్తూ, ప్రస్తుతం ఎనిమిదవస్థానం నుండి ముందంజ వేసే దిశగా చ్కెతన్య పరచడమే లక్ష్యసాధనగా కృషి చేయడమనేది శుభపరిణామం.

మన రాష్ట్ర మత్స్య ఉత్పత్తి మొదటిగా నదులు, రిజర్వాయర్లుల వలన అయితే రెండోది చెరువులు, కుంటలు, ట్యాంక్‌ల మీద ఆధారపడుతుంది. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులను సంఘటిత పరచి, మత్స్యకారులను, ఆక్వా రైతులను చ్కెతన్యపరచి, మత్స్యరంగానికి అవసరమైన చెరువు నిర్మాణము. చేప పిల్లలు, నీటి యజమాన్యం, చేపల మేత, ఆరోగ్య పరిరక్షణ, మార్కెటింగ్ సదుపాయాలతో పాటు ఋణ సౌకర్యం, సంక్షేమ పథకాలు మరియు మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ ప్రమాణాలతో సాగుచేసే ఇతర రాష్ట్రాలు, దేశాలకు దీటుగా మన రైతులను సాగులోను మరియు మార్కెటింగ్లోను సమాయాత్తపరచి అధిక లబ్ది చేకూరే విధంగా ఈ చిన్న ప్రయత్నం చేయడమైనది.

**చేపల సాగులో కార్ప్ చేపలు- సాగు పద్ధతులు :**

ప్రస్తుతం మంచినీటి చెరువులలో కట్ల, రోహు మరియు మ్రిగాల వంటి దేశీయ చేపలు, బంగారు తీగ, అమూర్ కార్ప్, గడ్డి చేప, వెండి చేప వంటి విదేశీ జాతి తెల్ల చేపలు పెంపకానికి అనువైన రకాలు. వీటి యొక్క పెరుగుదల ఎక్కువగా ఉండి రైతులకు మంచి ఆదాయాన్ని సమకూర్చుతాయి. ఇవేకాకుండా మార్పు, పంగాసియస్ వంటి క్యాట్ ఫిష్ రకాలు తిలాపియా మరియు మాంసాహార చేప అయినటువంటి కొరమీను కూడా మంచినీటిలో పెంచడానికి అనువైన రకాలు, చేపలే కాకుండా రొయ్య జాతుల్కెనటువంటి స్కాంపి, వెనామి మరియు ట్కెగర్ రొయ్యలను కూడా మంచినీటి చెరువులలో పెంచవచ్చు

**ముఖ్యమైన చేపల రకాలు :**

ఎ) బొచ్చె (లేబియో కట్ల): ఈ చేప నీటి పై భాగములో తిరుగాడుతూ సహజ ఆహారాన్ని మరియు అనుబంధ ఆహారాన్ని కూడా తీసుకుని 1 సంవత్సరకాలంలో, చెరువులలో 1 కిలో నుండి 2 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

బి) రోహు / శీలావతి (లేబియో రోహిటా) : ఈ చేపలు నీటి మధ్యభాగంలో ఈదుతూ సహజ మరియు అనుబంధ ఆహారాన్ని తీసుకొని మొదటి సంవత్సరకాలంలో 750 గ్రా., రెండవ సంవత్సరకాలంలో 2 కిలోల వరకు బరువు పెరుగుతాయి.

సి) మ్రిగాల / మోసు (సిర్రానస్ మ్రిగాల) : ఈ చేపలు చెరువు అడుగు భాగాన తిరుగుతూ అక్కడున్నటువంటి సేంద్రియ వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటూ చెరువులలో రెండు సంవత్సరకాలంలో 3 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

డి) బంగారు తీగ (సిప్రినస్ కార్పియో) : బంగారు తీగ చేపలు 6 %--% 8 నెలల వరకు నీరు నిలువ ఉండు చిన్న నీటిపారుదల చెరువుల్లో పెంచుటకు అనుకూలంగా ఉంటాయి. 6 నెలల్లో ఇవి 1 కిలో బరువు పెరుగుతాయి.

ఇ) వెండి చేప చందున : ఈ చేపలు నీటి పైభాగంలో ఈదుతూ అచ్చట లభ్యమగు సహజ ఆహారాన్ని తీసుకుంటాయి. ఇవి సంవత్సరకాలంలో 2 కేజీల వరకు పెరుగుతాయి.

ఎఫ్) గడ్డి చేప గ్రాస్ కట్టు : ఈ చేపలు చెరువులోని గడ్డిని, కలుపు మొక్కలను ఆహారంగా తీసుకొని చెరువుగట్ల వెంబడి మరియు చెరువులోని కలుపుమొక్కలను నియంత్రిస్తాయి. ఒక సంవత్సరకాలంలో 2-3 కిలోల బరువును కలిగి ఉంటాయి.

**చేపల పెంపకం పద్ధతులు :**

ఎ) సాంప్రదాయ పద్ధతి : ఇది చాలా ప్రాచీన పద్ధతి, సహజ సిద్ధముగా నీటి వనరులలో చేరిన చేపలను, కొన్ని నెలలు పెరిగిన తర్వాత, చెరువులో నీరు తగ్గినప్పుడు పట్టుకునే విధానము.

బి) విస్తృత పద్ధతి : సంప్రదాయ పద్ధతి కంటే మెరుగైనది. నీటి వనరులలో చేప పిల్లలను వదిలి. తర్వాత సంవత్సరాంతంలో నీరు తగ్గినప్పుడు చేపలను పట్టుకుంటారు.

సి) పాక్షిక సాంద్రత పద్ధతి : విస్తృత పద్ధతి కంటే మెరుగైనది. తక్కువ మోతాదులో ఎరువులు, కృత్రిమ ఆహారం ఇచ్చి చేపల దిగుబడిని పెంచవచ్చును. హెక్టారుకు 2,500-3,500 చేప పిల్లలను వదలవచ్చు. చేపల ఉత్పత్తిని దాదాపు రెట్టింపు లేదా 3 రెట్లు పెంచే అవకాశం కలదు. ఈపద్ధతిలో 2-4 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చు. దాదాపు అన్ని చెరువులు, కుంటలు, చిన్న రిజర్వాయర్లను ఈ పద్ధతి కిందికి తేవచ్చును. సహజ నీటి వనరుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచినప్పుడు నీటి యాజమాన్యంపై రైతులకు ఎలాంటి అదుపు ఉండదు.

డి) సాంద్రత పద్ధతి : ప్రత్యేకంగా నిర్మించిన చెరువుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచుతారు. దీనిలో ఎక్కువ సంఖ్యలో చేప పిల్లలను వదిలి అధిక మొత్తంలో ఎరువులు, కృత్రిమ ఆహారము వినియోగిస్తారు. దాదాపు ఒక ఎకరానికి 5,000-8,000 వరకు చేపపిల్లలను వదలవచ్చును. ఈ పద్ధతిలో నీటి యాజమాన్యం, ఆహార యాజమాన్యం పూర్తిగా రైతు ఆధీనంలో ఉంటుంది. క్రమ పద్ధతిలో చెరువు యొక్క భౌతిక, రసాయనిక స్థితి, చేపల పెరుగుదల మరియు ఆరోగ్యం వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి హెక్టారునకు 5-9 టన్నుల వరకు దిగుబడిని సాధించవచ్చు. చేపల పెంపకంలో ఉపయోగించే చేప రకాల సంఖ్య, విధానాన్ని అనుసరించి ఈ క్రిందిరకాల్కెనటువంటి చేపల పెంపకం చేపట్టవచ్చును.

మోనో కల్చర్ : ఈ పద్ధతిలో ఒకే రకం చేపలను పెంచుతారు. సాధారణంగా మాంసాహారుల్కెన చేపలు. ఈ విధానంలో పెంచబడతాయి. అంతేగాక తిలాపియ, రొయ్యలు మొదల్కెన వాటిలో ప్రత్యేకించి ఆడ, మగ జాతులను విడిగా పెంచే విధానం కూడా అమల్లో ఉంది.

పాలీకల్చర్ : ఈ విధానంలో చేపలతోపాటు మంచినీటి రొయ్యల వంటి ఇతర జాతులను కలిపి పెంచుతారు. దీని వలన అదనపు ఆదాయం పొందే వీలుంది. ఆహారంలో సాధారణంగా ఇచ్చే తవుడు, వేరుశనగ చెక్కతో పాటు రొయ్యలకు అదనంగా నత్తగుల్లల మాంసం, ఫిష్ మీల్ లేదా పెల్లేట్ మేతను ఆహారంగా ఇస్తారు.

మిశ్రమ జాతి చేపల పెంపకం : ఆహారం, స్థలం కోసం పోటీపడని అనేక చేప రకాలను ఈ విధానంలో పెంచుతారు. ఈ పద్ధతిలో చెరువులోని అన్ని స్థాయిల్లో గల ఆహారం పూర్తిగా వినియోగం అవుతుంది. చేపలు వదిలే ముందు చెరువు తయారీకి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువును ఎండ బెట్టాలి. తగు మోతాదులో సున్నం, సేంద్రియ ఎరువులు వాడాలి. కృత్రిమ ఆహారం 2-5% వరకు ఇవ్వవచ్చు. పెంపక విధానాలను అనుసరించి చేప పిల్లలను వదలవచ్చు. ఈ పద్ధతిలో 3, 4 లేదా 6 రకాల వరకు దేశీయ, విదేశీయ రకాల చేపలను కలిపి పెంచవచ్చును. దిగుబడి 5-7 టన్నులు వస్తుంది.

సమగ్ర పద్ధతి : ఈ పద్ధతిలో చేపల పెంపకం, ఇతర వ్యవసాయాధార ఉపాధులతో కలిపి దీని వలన పెట్టుబడులు తగ్గడమే కాక, సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించవచ్చు. రైతులు తమకు ఉన్న వనరుల నుండి అదనంగా ఆదాయం పొందుటకు ఈ పద్ధతి అనువైనది. ఈ పద్ధతి ద్వారా ఈ క్రింది పెంపకాలను చేపట్టవచ్చును.

1. వరి - చేపల పెంపకం
2. కోళ్ళు, బాతులు - చేపల పెంపకం
3. పశువులు (డ్కెరీ) - చేపల పెంపకం
4. ఉద్యానవన - చేపల పెంపకం (లేదా) కాయకూరలు - చేపల పెంపకం

**వేసవిలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు.!**

మంచినీటి రొయ్యల పెంపకం : మంచినీటి రొయ్యల పెంపకమునకు 'మాక్రోబ్రేకియం రోజన్బర్గ్' అనువైన రకము. దీనినే స్కాంపి అని అంటారు. ఇది వేగముగా పెరిగి, ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే శక్తిని కలిగి అన్ని మంచి నీటి వనరుల్లో పెంచుటకు అనుకూలమైన రకము. మంచినీటి రొయ్యల పెంపకము 1990 సంవత్సరములో మనదేశము లోను, 1994 సంవత్సరములో మన తెలుగు రాష్ట్రములలో మొదల్కెనది. 1994 సంవత్సరములో వచ్చిన తుఫాను, వరదలకు ట్కెగర్రొయ్యలకు వైరస్వ్యాధి సోకటంతో రైతులందరు మంచినీటి రొయ్యలపెంపకంపై దృష్టి సారించడంతో దేశములోనే ఆంధ్రరాష్ట్రము మొదటి స్థానంలో నిలిచినది.

**పెంపకము:**

**స్టాకింగ్ :** పోస్టు లార్వాలను చల్లని వాతావరణములో స్టాకు చేయవలెను. పోస్టు లార్వాలను రవాణా చేయు డబ్బాల నీరు మరియు నర్సరీలలో నీటి యొక్క ఉష్ణోగ్రత మరియు పి.హెచ్. ముందుగా పరిశీలించి వాటి యొక్క వ్యత్యాసము ఎక్కువగా ఉంటే ఉష్ణోగ్రత మరియు పి. హెచ్.లకు నెమ్మదిగా అలవాటు (అక్లిమట్కెజేషన్) చేయాలి. స్టాకింగ్ సాంద్రత 25-50 పి.యల్./ఒక చ.మీ. వరకు చేయవచ్చును.

అనుబంధ ఆహారము : పోస్ట్ లార్వాకు నర్సరీలలో సహజసిద్ధమైన ఆహారము లభిస్తుంది. అయిన అనుబంధ ఆహారము (క్రంబుల్స్) రొయ్య పిల్లల శరీర బరువుకు సమాన పరిమాణములో మొదటివారము రోజులు, రోజుకు రెండు పర్యాయములు చొప్పున, తర్వాత శరీర బరువుకు 10 శాతము తగ్గకుండా మేత ఇవ్వాలి.

కొర్రమీను చేపల పెంపకము : మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపల్కెన బొచ్చే, శీలావతి, మోసు, బంగారుతీగ, గడ్డిచేప, వెండిచేప వంటి జాతులే కాకుండా, నల్లచేపల్కెన కొర్రమెను పెంపకానికి అనువైన రకము. కొర్రమీను జాతి చేపలను "మర్రేల్స్" అని అంటారు. ఇవి మాంసాహార చేపలు. వీటి యొక్క తల, పాముతలనుపోలి ఉంటుంది. కనుక వీటిని "స్నేక్హెడ్ఫిష్" అని కూడా అంటారు.

కొర్రమీనులో నాలుగు జాతులున్నాయి. వీ టిలో చన్నా మరులియస్, చన్నా స్ట్రయేటస్ పెం పకానికి అనువైన రకాలు.

ఈ జాతిచేపలలో అనుబంధ శ్వాసవయవాలు ఉండటం వలన ఇవి నీటి బయట కూడా తేమగా ఉంచి నట్లైతే గాలిని పీల్చుకొని కొద్దిరోజుల వరకు బ్రతికి ఉండగలవు. అందువలన వీటిని "గాలిపీల్చేచేపలు" అని కూడా అందురు. ఈ ప్రత్యేక లక్షణము వలన వీటిని బ్రతికుండంగానే మార్కెటు చేయవచ్చును. వీటియొక్క మాంసం రుచిగా ఉండటమే కాకుండా ముళ్ళు చాలా తక్కువగా ఉంటాయి.

కనుక వినియోగదారులు అమితంగా ఈస్టపడతారు. ఈ చేపలను 8 నుండి 10 నెలలు పెంచినట్లైతే, ఇవి సుమారు 750 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 3 నుండి 4 టన్నుల ఉత్పత్తి సాదించవచ్చును. చెరువు నీటిని తగ్గించి కొరమీను చేపలను లాగుడువలలు, తేలుడువలలు, విసురుడువలలు మరియు చేతితో పట్టుకోవచ్చును. వీటిధరకే.జి .కిరూ .400/-లవరకు ఉంటుంది.

పంగస్ చేపలపెంపకం: ఇది విదేశీ జాతికి చెందిన చేప. ఆక్వారైతులు మంచినీటిలో మరియు కేజ్లో "ఫంగస్" చేపల పెంపకముపై ఆసక్తి చూపుతున్నారు. అయితే పంగస్చేపల పెంపకము చేపట్టే రైతాంగానికి భారత ప్రభుత్వము కొన్నిమార్గదర్శకాలను జారీ చేసింది. సదరు మార్గదర్శకాలను ఆక్వారైతాంగం తుచ తప్పకుండా పాటించవలసి యున్నది.ఫంగస్ చేపలపెంపకయాజమాన్యం: ఏకజాతి సంవర్ధనము (మోనోకల్చర్) మరియు బహుళజాతి సంవర్ధనము (పాలికల్చర్) ద్వారా పెంపకము చేపట్టవచ్చు. అయితే ఏకజాతి సంవర్ధనము ద్వారా మనరాష్ట్రంలో ఆక్వారైతాంగం అధిక పంట దిగుబడి సాధించడం జరుగుతుంది. పంగస్చేపలపెంపకములో అనుసరణీయమైన యాజమాన్యపద్ధతులు గురించి పరిశీలిద్దాం.

తిలాపియా చేపల పెంపకము : ఈ మధ్య కాలములో భారతప్రభుత్వము "న్కెలు తిలాపియా" పెంపకానికి కూడా అనుమతి ఇవ్వడం జరిగినది. "తిలాపియా" ఆఫ్రికా దేశపు చేప, దీని శాస్త్రీయ నామము "ఒరియోక్రోమిస్నిలోటికస్" (న్కెల్తిలాపియా) ఇది ప్రపంచవ్యాప్తంగా ఆహారపు చేపగా గుర్తింపు పొందిన "అందరి చేప" (ఎవ్రిబడీస్ఫిష్), అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండటం వలన దీనిని "ఆక్వాటిక్చికెన్"గా పరిగణిస్తారు.

న్కెలుతిలాపియా ఉష్ణమండల దేశాలలో బాగా పెరుగుతుంది. దీనిని పంజరాలు (కేజెస్), చెరువులు, ట్యాంకులలో సాగు చేయవచ్చు. ఇది సర్వభక్షకి, ప్లాంక్టాను, చిన్నచిన్న నీటి పురుగులు, క్రుళ్ళిన పదార్థాలను ఆహారముగా తీసుకుంటుంది. వీటిలో మగ చేపలు, ఆడచేపల కంటే వేగముగా పెరుగుతాయి. కనుక ఏకలింగ చేపలను (మగచేపలను) పెంచడము ద్వారా అధికోత్పత్తిని సాధించవచ్చును. ఆడ, మగచేపలను కలిపి పెంపకము చేపట్టినట్లయితే ఆడచేపలు పరిపక్వతకు వచ్చి గ్రుడ్లను విడుదల చేస్తాయి. పెరుగుదల తక్కువగా ఉంటుంది. కనుక రెండిరటిని కలిపి పెంపకము సాగించకూడదు.

పెంపక విధానము : తిలాపియా సాగు చేపట్టదలచిన రైతులు తప్పకుండా మత్స్యశాఖ వారికి దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకొనవలెను. తిలాపియా చేపలను చెరువులనుండి బయట సహజ నీటివనరులలోనికి ప్రవేశించకుండా, వరదల బారిన పడకుండా కట్టుదిట్టముగా పెంపకము సాగించాలి. కేవలం మగచేపలను లేదా వంధ్యత్వము గావించబడిన చేపల పెంపకము మాత్రమే చేపట్టవలెను. ఇటువంటి తిలాపియా చేపపిల్లలను, ప్రభుత్వము వారి అనుమతి పొందబడిన హేచరీలు, నర్సరీల నుండి మాత్రమే పొంది, పెంపకము చేపట్టవలెను. పెంపకపు చెరువు విస్తీర్ణము ఒక ఎకరంలో 5 (ఐదు) వేల చేపపిల్లలను వేసుకొని సాగుచేయవచ్చును.

జీవ పరిరక్షణ : తిలాపియా విదేశీ జాతి చేప. ఈ చేపలను మన సహజ నీటి వనరుల లోనికి ప్రవేశింపకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి. చెరువుచుట్టూ కంచె, పక్షుల బెడద లేకుండా వలఏర్పాటు, చెరువు చుట్టూ ఎత్త్కెన గట్లు, మురుగు నీటిని శుద్ధిచేసి వదలడం వంటి జీవపరిరక్షణ చర్యలు చేపట్టవలెను.

**రూప్చందు చేపల పెంపకము :**

మంచినీటిలో పెంచదగిన చేపజాతులలో తెల్ల చేపల్కెన కార్ప్తో పాటు రూపిందు్కడా పెంపకానికి అనువైన రకము, రూప్చంద్జాతిచేపలను 'పాకు' అని అంటారు. ఇవి శాకాహార మరియు మాంసాహార రకపు చేపలు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా రూప్చందు, పాకు, రెడ్బెల్లీ, రెడ్పాంపేట్ అని పిలుస్తారు. శాస్త్రీయనామం పైరక్టస్ర్బాకియో పొమస్. ఇది దక్షిణ అమెరికాలోని అమెజాన్ మరి యు ఒరినీకో నదులలో మొదటగా గుర్తించబడినది. ఈ చేపలుక నిపించడానికి ఫిరాణ చేపల పోలికలు ఉన్నప్పటికీ ఇది ఫిరాణ చేప మాత్రం కాదు. ఈ చేప ప్రత్యేక లక్షణము తీసుకున్న ఆహారాన్నికండరాల ద్వారా ప్రోటీన్గా మార్చుకుంటుంది. నీటి మధ్యస్థ భాగంలో నివసిస్తుంది.

పెంపకం : రూప్చంద్చేపలనుచిన్న నీటికుంటలు, కాలువలు, జలాశయాలు, ఆక్సిజన్తక్కువ ఉన్న మరియు లోతు తక్కువ ఉన్న నీటివనరులలో పెంచవచ్చును. వీటి పిల్లలు ఎక్కువగా మే-సెప్టెంబరు మధ్య దొరుకుతాయి. ఇవి సుమారు 2 %--% 4సెం.మీ. పొడవు ఉంటాయి. ఈ చేప హెక్టారుకు 6 వేల నుండి 10 వేల వరకు వేసి పెంచుకోవచ్చును. రూప్చంద్సాగులో అనుబంధ ఆహారంగా పెల్లెట్మేతను కూడా ఆహారంగా వాడవచ్చును. మేతను చెరువు అంత వెదజల్లడం లేదా సంచులలో ఉంచి చెరువులో అక్కడక్కడ ఉంచడం లేదా చెరువు నాలుగుమూలలో మేతవేసి అలవాటు చేయడం వంటి పద్ధతుల ద్వారా మేతను ఇవ్వవచ్చును. సాగులో ప్రతి 2 నెలలకు కొంత నీటి మార్పిడి అవసరము. కార్పు చేపల మాదిరిగానే వీటితో కూడా నీటిగుణాల యాజమాన్యత చేసినచో సరిపోతుంది. ఈ చేపలను 8%--%10 నెలలు పెంచినట్లయితే, ఇవి సుమారు 850-1000 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 5 నుండి 6 టన్నుల ఉత్పత్తి సాధించవచ్చును. చెరువు నీటిని తగ్గించి రూప్చంద్చేపలను లాగుడు వలలు, విసురు వలలు మరియు చేతితో పట్టుకోవచ్చును.

**పొడవు బంగారుతీగ (అమూర్ కామన్ కార్ప్) పెంపకం :**

మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపల్కెన కార్ప్తోపాటు అమూర్ కార్ప్ కూడా పెంపకానికి అనువైన రకము, ఈ జాతి చేపలను "పొడుగు బంగారు తీగ చేప" అని అంటారు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా దీని అమూర్ కామన్ కార్ప్/ అమూర్ కార్ప్ అనిపిలుస్తారు. శాస్త్రీయనామం సీప్రినస్ కార్పియో హేమటోప్టేరస్. ఇది చ్కెనా దేశంలోని అమూర్ నదిలోమొదటగా గుర్తించబడినది. మొదటగా ఈ చేపను ఏసియన్ కార్ప్ సెంటర్ వారు దీనిని డెవలప్ చేసి ప్రపంచానికి అందించారు.

మొట్టమొదటగా మనదేశంలో 2010 సంవత్సరంలో అమూర్ కార్ప్ చేపలను మేఘాలయలో హంగేరీ దేశం నుండి ప్రవేశపెట్టారు. ఈ చేపలురెండు జతల మీసాలను కలిగి ఉంటాయి.అమూర్ కార్ప్ చేపల పెంపకంలో ఉన్న ప్రయోజనాలను

పరిశీలిస్తే : వేగంగా పెరుగును (27% పేరుదలలో వేగం మాములు బంగారుతీగ కంటే) ఆలస్యంగా పక్వత చెంది మాములు బంగారు తీగవలే ఆహారపు అలవాటు కలిగి ఉండి కృత్రిమ ఆహారం కూడా తింటుంది. వ్యాధి నిరధక శక్తి ఎక్కువ మరియు మాములు బంగారుతీగ వలే శరీరం పొట్టగా ఉండక పొడవుగా ఉంటుంది

పెంపకం : ఈ రకపు చేపలను సర్వసాధారణంగా పాలి కల్చర్/ మోనో కల్చర్ చేపలపెంపకంలో వాడుకొని రైతులు మంచి లాభాలను పొందవచ్చును.

# తోటకూర సాగు -యాజమాన్య పద్ధతులు

తెలంగాణలో సుమారుగా 12173 హెక్టార్లలో ఆకు కూర పంటలు సాగవుతున్నాయి. సాలీన 1,21,730 టన్నుల దిగుబడి భిస్తున్నది. భారతీయ భోజనంలో ఏ ప్రాంతం వారైనా అత్యధిక పోషక విలువలు కలిగిన తోటకూరను తప్పని సరిగా వినియోగిస్తారు. సమీకృత పోషకాహారంలో భాగమైన లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయి. రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తారంగా తోటకూరను సాగుచేస్తారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని గోదావరి నదికి ఇరువైపులా సుమారు 13 మండలాల్లోని అనేక హెక్టార్లలో ఆకు కూరలు ముఖ్యంగా తోటకూర సాగవుతుంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలు, కోస్తా జిల్లాల్లోని సముద్రతీరపు గరువు నేలల్లో రుచికరమైన తోటకూర భిస్తుంది.

వాతావరణం :వివిధ శీతోష్ణస్థితుల్లో పెంచడానికి అనువైనది. నీటి అవసరం పరిమితంగా ఉంటుంది. శీతాకాంలో మాత్రం 150 సెల్సియస్ ఉష్ణోగ్రత లోపు పెరుగుద సరిగా ఉండదు.

నేలలు :ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం పిహెచ్ 6 0 -7 0 మధ్య ఉన్న నేలలు సాగుకు అనుకూలం. బంక మట్టి నేలలు, ఇసుక నేలలు పనికి రావు. వర్షాకాంలో జూన్ నుండి డిసెంబరు వరకు, వేసవికాలంలో జనవరి నుండి మే వరకు సాగు చేసుకోవచ్చు.

రకాలు :సాధారణంగా కోస్తా జిల్లాలో తీర ప్రాంతంలో పండిరచే తోటకూర బాగా ఎత్తుగా ఎదిగి కాండంను కూడా కూరకు వినియోగించుకోవచ్చు. తోటకూర కాడలుగా పేరొందిన ఈ రకం ఇక్కడ విస్తారంగా సాగు చేస్తారు. ఆకుతోపాటు ఎత్తుగా ఎదిగిన కాడను వివిధ రకాలుగా మేళవించి వంటలు చేస్తారు. ఇక సాంప్రదాయకంగా దొరికే చిలకతోటకూర, కొయ్యతోటకూర ఒక సందర్భంలో ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. వాణిజ్య పద్ధతిలో సాగుచేయడానికి అనేక హైబ్రీడ్ రకాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ఆర్ఎన్ఏ 1 :ఈ రకంలో ఆకులు మరియు కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. దీనిలో విటమిన్ ఎ.సి లు అధికంగా ఉండడమే కాకుండా కాండం కూడా పీచు లేకుండా మృదువుగా ఉండి రుచికరంగా ఉంటుంది. నెల రోజుల్లో ఒక ఎకరాకు 6.7 టన్నుల దిగుబడిని ఇస్తుంది. మొదటికోత విత్తిన 15 -20 రోజులకు వస్తుంది. కోసిన తరువాత శాఖలు బాగా విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ మరియు వేసవికాంలో పండించేందుకు అనువైనది.

కో 01- 02 :కో 01లో ఆకు మరియు కాండం లావుగా ఉండి ఎకరానికి 3 నుండి 5 టన్నుల దిగుబడిని 25 రోజుల్లో ఇస్తుంది. ఆకు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా నల్లగా ఉంటాయి. ఆకులు కోలగా ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరాకు 4.5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

పూసాచోటి చౌల్కె : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కోత రకం.

పూసాబడి చౌల్కె : మొక్కలు పొడవుగా, కాండం లావుగా లేతగా ఉండి, ఆకు పెద్దవిగా ఉంటాయి.

సిరికూర : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరానికి 4 %--% 5 టన్నుల దిగుబడి వస్తుంది.

నేల తయారీ :నాలు గైదు సార్లు దుక్కి దున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువు ఎరువును వేయాలి. మడులను బాగా చదును చేసుకోవాలి.

విత్తనాలు వేసే విధానం :2ఐ1.5 మీటర్లు మడులో పలచగా విత్తుకోవాలి. ఎకరాకు 800 గ్రా. విత్తనం అవసరమవుతుంది. విత్తనంతో పాటు 10 రెట్లు సన్నటి ఇసుకను కలిపి వేయాలి. నారుమడిలో పోసుకుని 20ఐ20 సెం.మీ దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే ఎకరాకు ఒక కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే రెండు కిలోలు కావాలి.

నీటి యాజమాన్యం :భూమిలోని తేమను బట్టి 7-10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 -6 రోజుకు ఒక తడిని ఇవ్వాలి. కోస్తా జిల్లాలో నీరు భూమి ఉపరితలం పైననే తక్కువ లోతులో లభించడంతో నీటిని బుడ్లు (మట్టి కుండల)తో వెదజల్లుతారు. ఈ తరహా నీటి యాజమాన్యం వల్ల మొక్క మొలచిన నాటినుండి పంట కోతకు వచ్చే వరకు మొక్క ఏపుగా ఎదుగుతుంది.

దిగుబడి :తోటకూర రెండు రకాలుగా సాగు చేస్తారు. అవి 1. కోతరకం, 2. వేళ్ళతో సహా పీకే రకం. కోత రకాల్లో విత్తిన 25 రోజులకు మొదటిసారిగా కోసుకోవచ్చు. తరువాత 7 లేక 15 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజుల వరకు 4.5 టన్ను దిగుబడి తీసుకోవచ్చు. మొక్కను వేర్లతో సహా పీకి కట్టకట్టే రకాల్లో మూడు టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

అంతర పంటగా :గరువు నేలల్లో వేసే వరి పంటలో తోటకూరను వరుస మధ్యలోనూ, గట్లపైన వేస్తారు. అదేవిధంగా వేరుశెనగ పైరులో కూడా అంతర పంటగా సాగు చేస్తారు. పెరటిదొడ్లో రసాయన ఎరువులు లేకుండా తోటకూరను విత్తుకొని, పశువుల ఎరువు, సేంద్రియ ఎరువు, బయోఉత్పత్తుల సహాయంతో ఇంటికి కావలసిన ఆరోగ్యకరమైన, రుచికరమైన తోటకూరను పండిరచుకోవచ్చు.

సస్యరక్షణ : తోటకూరకు ప్రధానంగా రెండు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. అవి..

తెల్ల మచ్చ తెగులు , 2. ఆకు తినే గొంగళి పురుగు

తెల్ల మచ్చ తెగులు :ఆకు అడుగుభాగానతెల్లటి బుడిపెలు వంటివి ఏర్పడతాయి. ఆకు పై భాగాన లేత పసుపురంగు మచ్చలు ఏర్పడి పండుబారి



పోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకు అడుగు భాగం తడిచేలా చూడాలి. ఆకును తినే గొంగళి పురుగు, చిన్న, పెద్దవి ఆకును తినివేసి చిల్లులు చేస్తాయి. అందువల్ల మార్కెట్‌లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చేసిన తరువాత కనీసం 10 రోజుల తరువాత ఆకును కోసుకోవాలి.

ఆకు తినే గొంగళి పురుగు :చిన్న, పెద్ద పురుగు, ఆకును కొరికి వేయడం వల్ల ఆకు పనికి రాకుండా పోవడమేకాక మార్కెట్లో సరైన రేటు రాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తరువాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకు కోయాలి.

# పాకిస్తాన్: సింధు నదిలో టన్నుల కొద్ది బంగారం ఉందా?

## 150 కేజీల పువ్వు.. దుర్వాసన భరించలేం



అస్ట్రేలియాలో అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. 'కార్ప్స్ ఫ్లవర్' అనే పిలిచే ఒక పువ్వు వికసించింది. ఈ ప్రత్యేక క్షణాలను ఆన్‌లైన్‌లో వేలాదిమంది వీక్షించారు. ఈ పువ్వును టైటాన్ అరమ్ అని కూడా పిలుస్తారు. ఇది సిడ్నీలోని రాయల్ బొటానిక్ గార్డెన్స్‌లో ఉందిాలా ఏళ్లకు ఒకసారి మాత్రమే ఈ పువ్వు వికసిస్తుంది. అది కూడా 24 గంటలు మాత్రమే ఉండటం దీని ప్రత్యేకత. పువ్వును 'పుట్రిసియా' అని కూడా పిలుస్తుంటారు. మిగతా పుష్పాల్లా సువాసన కాకుండా ఇది దుర్వాసన వెదజల్లుతుంది. తడిసిన సాక్స్, కుళ్లిన జంతు కళేబరాల నుంచి వచ్చే దుర్వాసనను పోలి ఉంటుంది. ఈ పుష్పం వికసిస్తుండడాన్ని లైవ్‌స్ట్రీమింగ్‌లో చూసిన కొందరు దీనిపై జోకులు కూడా వేశారు. ఈ పువ్వు ఎక్కడి నుంచి తీసుకొచ్చారు?. మొదటగా 8,000 మంది హాజరయ్యారు. పుష్పం నెమ్మదిగా దాని ఆకారాన్ని మార్చుకుంటుండగా ఆ సంఖ్య కొన్నిగంటల్లోనే రెట్టింపు అయింది. వీక్షకుల ఉత్సాహం చూస్తే 2020 సిడ్నీ ఒలింపిక్స్‌లా అనిపించిందని రాయల్ బొటానిక్ గార్డెన్స్‌లోని హార్టికల్చర్ డైరెక్టర్ జాన్ సీమన్ అన్నారు. "పువ్వు వికసించడానికి ముందే 15,000 మంది చూశారు" అని సీమన్ చెప్పారు. ఈ మొక్కకు సుమారు 10 సంవత్సరాల వయస్సు ఉంటుందని సీమన్ వివరించారు. "మొక్క మూడు సంవత్సరాల వయస్సులో ఉండగా లాస్ ఏంజెలస్ బొటానిక్ గార్డెన్ నుంచి తీసుకువచ్చాం. గత ఏడేళ్లుగా మా బృందం దానిని సంరక్షిస్తోంది" అని ఆయన అన్నారు. "చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే 15 సంవత్సరాలలో మొదటిసారి పుష్పించింది" అని సీమన్ పేర్కొన్నారు. స్తబ్దుగా ఉన్న చాలారోజుల తర్వాత పుట్రిసియా ఎరుపు వెల్వెట్ రోప్ నుంచి వికసించడం మొదలవడంతో లైవ్ స్ట్రీమ్ ఉత్సాహంగా మారింది. పువ్వు వికసించినప్పుడు వీక్షకులకు స్పాట్ అనే మెరూన్ లేదా ముదురు ఎరుపు స్కర్ట్ లాంటి భాగం కనిపించింది. ఇది మధ్యలో పొడవుగా ఉన్న స్పాడిక్స్ చుట్టూ వీడుతూ కనిపించింది. చాలా నెమ్మదిగా..

పుట్రిసియా పూర్తిగా ఎప్పుడు వికసిస్తుందో "కచ్చితంగా తెలుసుకోవడం కష్టం" అని నిర్వాహకులు చెప్పారు. అయినా కూడా వేలాదిమంది ఆన్‌లైన్‌లో దీనికోసం వేచి ఉన్నారు. "పుట్రిసియా ఎలా ఉందో చూడటానికి మళ్లీ వచ్చాను" అని ఒక వీక్షకుడు అన్నారు. "ఇది త్యంత నెమ్మదైన ప్రదర్శన" అని మరొకరు అన్నారు. ఇంకొకరు "రాత్రంతా చూశాను, నిద్రలోకి జారుకున్నాను, మేల్కొన్నాను. మళ్లీ చూశాను. అలసిపోయాను, కానీ పుట్రిసియా బలంగా ఉంది. %ఔెఔెఖీ%." అని రాశారు.

వీక్షకుల నుంచి వచ్చిన ఇతర ఫన్నీ పద బంధాలలో %ఔణచీా% (వి డోంట్ రష్ పుట్రిసియా), %దీదీదీ% (బ్లెస్డ్ బీ ది బ్లూమ్) ఉన్నాయి. కార్ప్స్ ఫ్లవర్ ఇండోనేషియాలోని సుమత్రా వర్షారణ్యాలలో మాత్రమే పెరుగుతుంది. అక్కడ దీనిని "బుంగా బంగ్కై" అని పిలుస్తారు. ఇండోనేషియాలో ఈ పదానికి "కార్ప్స్ ఫ్లవర్" అని అర్థం. దీని శాస్త్రీయ నామం, అమోర్ఫోఫాలస్ టైటానమ్. ప్రాచీన గ్రీక్ నుంచి వచ్చినదే ఈ పదం. దానికి 'వికృత రూపంలో ఉన్న భారీ పురుషాంగం' అని దానికి అర్థం. పువ్వు వికసించినప్పుడు పొడవైన స్పాడిక్స్ కుళ్లిన మాంసం వంటి వాసనను వెదజల్లుతుంది. ఇది మాంసాహారమని భావించి కీటకాలు దానిపైకి వస్తుంటాయి. కాబట్టి అవి మగ, ఆడ పువ్వుల మధ్య పుప్పొడిని వ్యాప్తి చేయడంలో సహాయపడతాయి. కార్ప్స్ ఫ్లవర్ 3 మీటర్లు పొడవు వరకు పెరుగుతుంది. 150 కేజీల వరకు బరువు ఉంటుంది స్పాడిక్స్ దిగువన వందల కొద్దీ చిన్న పువ్వులు ఉంటాయి. సిడ్నీలోని రాయల్ బొటానిక్ గార్డెన్స్‌లో ఉన్న అనేక టైటాన్ ఆర్మ్‌లలో పుట్రిసియా ఒకటి, ఇక్కడ 15 సంవత్సరాల క్రితం పువ్వు చివరిగా వికసించింది. ఇటీవల, మెల్‌బోర్న్, అడిలైడ్‌లోని బొటానిక్ గార్డెన్‌లు సహా ఆస్ట్రేలియా అంతటా ఇతర కార్ప్స్ ఫ్లవర్స్ వికసించాయి. వేలాదిమంది సందర్శకులు వచ్చారు. టైటాన్ అరమ్ మొట్టమొదట సుమత్రా వెలుపల 1889లో లండన్‌లోని క్యూ గార్డెన్స్‌లో వికసించింది. పులి మూత్రం అమ్ముతున్న జూ నిర్వాహకులు.. ఒక్క సీసా ఎంతో తెలుసా..?

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న కొన్ని వార్తలు వింటుంటే తల తిరుగుతుంది. ఇప్పుడు ఓ జూ పులి మూత్రాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటోందంటూ ఓ వింత వార్త వినిపిస్తోంది. అవును బెణుకు, కండరాల నొప్పి, వాతానికి మందుగా పులి మూత్రాన్ని విక్రయిస్తున్నారు. 250 మి.లీ పులి మూత్రం రూ. 600 విక్రయిస్తున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.

## పులి మూత్రం అమ్ముతున్న జూ నిర్వాహకులు.. ఒక్క సీసా ఎంతో తెలుసా..?




టెక్నాలజీ పరంగా అందరినీ మించిపోయేలా ఎదిగిన చైనా.. ఆహారపు అలవాట్లు, కొన్ని వింత విషయాలతో తరచూ వార్తల్లో నిలుస్తోంది. చైనీస్ జూ ఇప్పుడు పులి మూత్రాన్ని విక్రయిస్తూ ప్రపంచ వ్యాప్తంగా మరోమారు వార్తల్లో నిలిచింది.. అవును, చైనాలోని ఒక జూ పులి మూత్రాన్ని అమ్ముతూ డబ్బు సంపాదిస్తోంది. బెణుకు, కండరాల నొప్పులు, వాతానికి ఇది ఔషధంగా వారు ప్రచారం చేస్తున్నారు. 250 మిల్లీ లీటర్ల పులి మూత్రం రూ. 600 విక్రయిస్తున్నారు. ఈ వార్త వైరల్ కావడంతో పులి మూత్రం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనే చర్చ ఇంటర్‌నెట్ వేదికగా విస్తృతంగా మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళితే%నైరుతి చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని యాన్ బిఫెంగ్జియా వైల్డ్‌లైఫ్ జూ 250 %ఎత్రీ% సైబీరియన్ టైగర్ మూత్రాన్ని విక్రయిస్తోంది. దాదాపు 50 యువాన్లు లేదా రూ. 600కి విక్రయిస్తోంది. పులి మూత్రం నింపిన బాటిళ్ల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఓ పర్యాటకుడు ఈ విషయాన్ని వెల్లడించాడు. పోస్ట్ (%ూజవీూ%) ప్రకారం%ఔ%చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని ఒక జంతుప్రదర్శనశాలలో సైబీరియన్ పులి మూత్రాన్ని సీసాలో విక్రయిస్తోంది. పులి మూత్రం కండరాల నొప్పి, దీర్ఘకాలిక రుమాటిజం, బెణుకుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. తెల్ల వైన్‌లో నానబెట్టిన అల్లం సహాయంతో నొప్పి ఉన్న ప్రదేశంలో పులి మూత్రాన్ని పూయండి, అని జూలోని ఔషధ తయారీదారు పులి మూత్రం సీసాలపై రాసి ఉంచారు. ఈ విషయంపై చైనా మీడియా వైద్య నిపుణులతో మాట్లాడినప్పుడు వారు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వారిలో చాలామంది పులి మూత్రం సాంప్రదాయ ఔషధం కాదని, దీనికి నిరూపితమైన ఔషధ గుణాలు లేవని పేర్కొన్నారు. పులి మూత్రాన్ని విక్రయించడం ప్రమాదకరమని, ప్రయోజనకరం కాదని కొందరు నిపుణులు అభివర్ణించారు.









ఇదేమీ తొలిసారి కాదు. గతంలోని పాకిస్తాన్‌లోని అనేక ప్రభుత్వాలు తాము విలువైన లోహాలను గుర్తించినట్లు ప్రకటించుకున్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని చినియోట్ నగరంలో తాము భారీ పరిమాణంలో ఇనుము, వెండి, బంగారు నిల్వలను గుర్తించినట్లు 2015లో నాటి ప్రధాని నవాజ్ షరీఫ్ ప్రకటించారు. ఈ నిల్వలతో పాకిస్తాన్ సుసంపన్నం అవుతుందని చెప్పారు.

పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ శాఖ మంత్రి నుంచి కూడా తాజాగా ఇలాంటి ప్రకటనలే వచ్చాయి. అటోక్ ప్రాంతంలో 700 బిలియన్ పాకిస్తానీ రూపాయల విలువైన బంగారం నిల్వలు ఉన్నాయని మైనింగ్ శాఖ మంత్రి షేర్ అలీ గొర్చానీ చెప్పారు.

అటోక్ నుంచి 32 కిలోమీటర్ల దూరంలో 28 లక్షల తులాల బంగారు నిల్వలు ఉన్నట్లు మంత్రి చెప్పారని స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం ఈ బంగారం విలువ 600 నుంచి 700 బిలియన్ల పాకిస్తానీ రూపాయలు ఉండవచ్చని అంచనా. అటోక్ సమీపంలో సింధు, కాబుల్ నదులు కలిసే ప్రాంతంలో బంగారం నిల్వలు ఉన్నట్లు గత వారం పంజాబ్ ప్రావిన్స్ మాజీ మంత్రి ఇబ్రహీం హస్సన్ మురాద్ చెప్పారు.

తాను మంత్రిగా ఉన్న సమయంలో అటోక్ వద్ద కొంతమంది మెషీన్లతో బంగారం కోసం తవ్వకాలు జరుపుతున్నట్లు వెలుగులోకి వచ్చిందని ఆయన ఒక ప్రైవేట్ చానల్‌తో మాట్లాడినప్పుడు చెప్పారు. అటోక్ వద్ద బంగారం కోసం కొంతమంది వ్యక్తులు తవ్వకాలు జరుపుతున్నట్లు విచారణలో తేలడంతో ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించామని, అక్కడ బంగారం కోసం అన్వేషణపై నిషేధం విధించినట్లు హస్సన్ మురాద్ చెప్పారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ పాకిస్తాన్ (జీఎస్‌పీ) 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో 500 నమూనాలు సేకరించిందని, ఆ ప్రాంతంలో బంగారు నిల్వలు ఉన్నట్లు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు.

ఈ ప్రకటనల తర్వాత పాకిస్తాన్‌లో నిజంగానే బంగారం నిల్వలు ఉన్నాయా? వాటన్నింటినీ తవ్వి వెలికి తీస్తే ఎంత బంగారం వస్తుందనే ప్రశ్నలు తలెత్తాయి. సౌదీ అరేబియాలోని ఫ్యూచర్ మినరల్స్ ఫోరం సంస్థకు పాకిస్తాన్ ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం, పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుంక్వా ప్రాంతంలో 1.6 బిలియన్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లు తెలిపింది. పాకిస్తాన్‌లో ఏటా ఒకటిన్నర, రెండు టన్నుల బంగారం వెలికి తీస్తున్నట్లు ఆ నివేదికలో పేర్కొంది. వచ్చే పదేళ్లలో అది పది టన్నులకు చేరుతుందని చెప్పారు. బలూచిస్తాన్‌లోనే వెండి నిల్వలు కూడా ఉన్నట్లు ఆ నివేదికలో తెలిపారు. పాకిస్తాన్‌లో వెండి తవ్వకాలు రాగి, బంగారంతో ముడి పడి ఉన్నాయని, ఇందుకు అనేక కారణాలు ఉన్నాయని ఆ నివేదిక తెలిపింది. దేశంలో ఉన్న వెండి అంతా ఇతర లోహాల ఉత్పత్తిలో భాగంగా అదనంగా ఉత్పత్తి అవుతున్నదే. ఇంధన శాఖ కింద పని చేస్తున్న ఓ సంస్థ దేశంలోని అనేక ప్రాంతాల్లో విలువైన లోహాలు, ఖనిజాలను వెలికి తీస్తోందని జీఎస్‌పీ 2022-23 నివేదిక చెబుతోంది. పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న గిల్గిత్ బాల్టిస్తాన్‌లోని బరిత్ హన్కోయి ప్రాంతంలో బంగారం, రాగిని వెలికి తీసేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ పాకిస్తాన్ అధ్యయనం చేస్తోందని ఆ నివేదిక తెలిపింది. దీంతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని అటోక్ జిల్లా, ఖైబర్ పఖ్తుంక్వా జిల్లాలోని మన్షహరా జిల్లాల్లో జియో కెమికల్ సాంకేతికతను ఉపయోగించి ప్లేసర్ గోల్డ్‌తో పాటు ఇతర లోహాలు ఉన్నాయేమోనని గుర్తించేందుకు జీఎస్‌పీ ప్రయత్నాలు చేసింది. అటోక్ జిల్లాలో బంగారం ఉందా లేదా అనే విషయమై జియో ఫిజికల్ సర్వేలు నిర్వహించి, నమూనాలు వెలికి తీసి వాటిపై అధ్యయనం చేశారు. దీనికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి ఇచ్చినట్లు జీఎస్‌పీ తెలిపింది. ఖైబర్ పఖ్తూంక్వాలో ప్లేసర్ గోల్డ్ ఎక్కడెక్కడ ఉందనే దాని గురించి తెలుసుకునేందుకు కృషి జరిగిందని ఈ నివేదిక తెలిపింది. చిత్రాల్, స్వాత్, బునిర్ ప్రాంతాల్లోని ఆరు వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో జియోలాజికల్ మ్యాపింగ్ చేశారు. ఈ ప్రాంతాలే కాకుండా, సింధ్‌లోని తెహసిల్ నగర్ పార్కర్‌లోనూ బంగారం నిల్వలను గుర్తించినట్లు జీఎస్‌పీకి చెందిన అధికారి ఒకరు బీబీసీతో చెప్పారు. ఆయన తన పేరును రహస్యంగా ఉంచాలని కోరారు. తెహసిల్ నగర్‌లో ఉన్న బంగారం నిల్వల గురించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని ఆయన చెప్పారు. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని చాగి జిల్లాలో 1990లో ప్రారంభమైన సెండక్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చైనాకు చెందిన సంస్థకు ఇక్కడ తవ్వకాల బాధ్యతను అప్పగించారు. చైనా సంస్థ ఇక్కడ ఖనిజ వనరుల శుద్ధి కర్మాగారంతో స్థానికుల కోసం ఒక కాలనీ ఏర్పాటు చేసి కాలనీకి విద్యుత్, తాగునీటి సరఫరా సౌకర్యాన్ని అందిస్తోంది. సెండక్ ప్రాజెక్టు నిర్మాణం 1995లో మొదలైంది. 1500 టన్నుల రాగి, బంగారం ఉత్పత్తి చేసిన తర్వాత సాంకేతిక, ఆర్థిక కారణాల వల్ల ఈ ప్రాజెక్టును అటకెక్కించారు. 2003లో ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభం అయ్యాయి. 2003లో ఈ ప్రాజెక్టును చైనా మెటలర్జికల్ కనస్ట్రక్షన్ కార్పోరేషన్‌కు అప్పగించారు. 2003 ఆగస్టు నుంచి ఈ సంస్థ వాణిజ్యపరమైన తవ్వకాలు చేపట్టింది. అప్పటి నుంచీ ఈ సంస్థ తవ్వకాలు కొనసాగిస్తోంది. ప్రాజెక్టు దక్షిణం వైపు ఉన్న గనిలో 75.8 మిలియన్ టన్నుల ఖనిజ నిల్వలు ఉన్నాయని ఇందులో టన్నుకు 0.47 గ్రాముల బంగారం ఉందని సెండక్ ప్రాజెక్టు వెబ్‌సైట్ చెబుతోంది. సెండక్ ప్రాజెక్టులోని ఈ గని నుంచి ఏటా 1,150 కిలోల బంగారం, 15 వేల టన్నుల రాగి రజను, 1,000 కిలోల వెండి వెలికితీయవచ్చు. మొదట అంచనా వేసిన దాని ప్రకారం ఉత్తరం వైపు ఉన్న గనిలో 46.4 మిలియన్ టన్నుల ఖనిజ నిల్వలు ఉన్నాయి. ఇందులో ఒక టన్ను రాగి రజను వెలికి తీస్తే అందులో 0.37 శాతం రాగి లభిస్తుంది.

బంగారం విషయానికొస్తే ఒక టన్నులో బంగారం 0.14 శాతం చొప్పున మొత్తం రాగి బంగారం కలిపి 6,346 కేజీలు లభిస్తుంది. 2021లో 16 వేల మెట్రిక్ టన్నుల రాగిని వెలికి తీసినట్లు చైనాకు చెందిన సంస్థ ఒక నివేదికలో తెలిపింది.

అయితే అందులో బంగారం ఎంత ఉందో మాత్రం వెల్లడించలేదు. గిల్గిత్, హుంజా, ఘూజర్‌లో బంగారం నిల్వలు ఉండే అవకాశం ఎక్కువగా ఉందని ఎగువ దిర్‌లోని షహీద్ బెనజీర్ భుట్టో యూనివర్సిటీలో జియాలజీ విభాగంలో పని చేస్తున్న డాక్టర్ ఎహ్తెషామ్ ఇస్లామ్ అన్నారు. అప్పర్ దిర్ నుంచి చిత్రాల్ వరకు రాగి భారీ మొత్తాలలో లభిస్తుందని, రాగితో పాటు బంగారం దొరికినా, దాని పరిమాణం చాలా కొద్దిగా ఉంటుందని ఆయన అన్నారు.

"మీకు వంద రాగి ముద్దలు లభిస్తే, అందులో 0.1 లేదా 0.2 శాతం బంగారం మాత్రమే లభించే అవకాశం ఉంది" అని ఆయన అన్నారు. నదుల్లో దొరికే బంగారం గురించి ప్రొఫెసర్ అద్నాన్ మాట్లాడుతూ "బంగారు గనులు ఉన్న పర్వత ప్రాంతాల్లో నది ప్రవహించేటప్పుడు రాళ్లలో బంగారు ముక్కల్ని కూడా అది తనతో పాటు తీసుకు వెళుతుంది" అని చెప్పారు. "మైదానాల్లోకి రాగనే నది ప్రవాహం నెమ్మదిస్తుంది. దీంతో నదిలో కొట్టుకొచ్చిన లోహాల ముక్కలు నదీ తీరంలోకి వస్తాయి. అలా దొరికిన బంగారాన్ని ప్లేసర్ గోల్డ్ అంటారు" అని ప్రొఫెసర్ అద్నాన్ వివరించారు. పాకిస్తాన్ నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ జియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ తాహిర్ షా నేతృత్వంలో ఇటీవలే ఒక రీసర్చ్ ప్రాజెక్ట్ పూర్తయిందని డాక్టర్ ఎహ్తెషామ్ ఇస్లామ్ చెప్పారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, గిల్గిత్‌లో పుట్టిన సింధునదిలో బంగారం ఎంత మేరకు ఉందనే దాన్ని కనుక్కునేందుకు ప్రయత్నం చేశారు. ఈ పరిశోధనలో భాగంగా నదీ తీరంలోని వివిధ ప్రాంతాల్లో ప్లేసర్ గోల్డ్ లభిస్తున్నట్లు తేలింది.

అటోక్ నుంచి సింధునది పొడవునా ఇలాంటి ప్రదేశాలు చాలా ఉన్నాయని ప్రొఫెసర్ అద్నాన్ చెబుతున్నారు. ఈ ప్రాంతంలో నది పొడవునా స్థానికులు బంగారం కోసం వెదుకుతుంటారు. అలా దొరికిన బంగారాన్ని స్థానికంగా అమ్ముకుంటున్నారు. అయితే ఇవేమీ భారీ పరిమాణంలో లేవని, అందుకే అక్కడ పరిశ్రమల ఏర్పాటు లాభదాయకం కాదని అద్నాన్ చెప్పారు. ఎగువ దిర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో దొరికే బంగారంతో పోలిస్తే సెండక్ ప్రాజెక్టులో భాగంగా వెలికి తీస్తున్న రాగి ఖనిజంలో బంగారం ఎక్కువగా లభిస్తోందని ఎహ్తెషామ్ చెప్పారు. "బలూచిస్తాన్‌లోని చాగి, దాని చుట్టు పక్కల ప్రాంతాల్లో బంగారు నిల్వలు, ఉత్తర పాకిస్తాన్‌లో ఉన్న వాటి కంటే ఎక్కువ" ఆయన తెలిపారు. "వజీరిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాగి నిల్వలు ఉన్నాయి. అందులో అక్కడక్కడా బంగారం కూడా ఉంది. అయితే అది ఎంత ఉందనేది అంచనా వెయ్యడం కరెక్టు కాదు" అని ఎహ్తెహామ్ అన్నారు. పాకిస్తాన్‌లో కనుక్కున్న బంగారు నిల్వలు యాక్సిడెంటల్‌గా బయటపడ్డవేనని ప్రొఫెసర్ అద్నాన్ ఖాన్ చెప్పారు. ఖనిజ నిల్వల కోసం అన్వేషించే సంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయ లోపం ఉందని, దాని వల్లనే ఇలా జరుగుతోందని, దీని వల్ల అనేక ప్రాంతాల్లో ఖనిజాల గురించిన వివరాలు వెలుగులోకి రావడం లేదని ఆయన అన్నారు.

# త్రిష ఇదైనా ఓకే చేస్తుందా..?



చెన్నై చంద్రం త్రిష కృష్ణన్ కెరీర్ మళ్లీ ఊపందుకుంది. 20 ఏళ్లుగా సౌత్ సినీ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న త్రిష రీసెంట్ గా వచ్చిన పొన్నియిన్ సెల్వన్ సినిమాలో కూడా తన మార్క్ చూపించింది. ఇక ఆ సినిమా తర్వాత దళపతి విజయ్ సినిమాలో కూడా ఛాన్స్ దక్కించుకుందని తెలుస్తుంది. కోలీవుడ్ లో త్రిష వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. అయితే అమ్మడు తెలుగు సినిమా అవకాశాలు వచ్చినా పెద్దగా ఆసక్తి చూపట్లేదట.స్టార్ సినిమాల నుంచి యంగ్ హీరోల సినిమాల దాకా త్రిష ని అడగడం ఆమె సారీ చెప్పడం రిపీట్ అవుతుంది. ఇదిలా ఉంటే మాస్ మహరాజ్ రవితేజ హీరోగా జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కెవి ఒక సినిమా ప్లానింగ్ లో ఉంది. దిల్ రాజు ఈ క్రేజీ కాంబో సెట్ చేసినట్టు తెలుస్తుంది. జాతిరత్నాలు సినిమాతో తనకంటూ ఒక మార్క్ సెట్ చేసుకున్న అనుదీప్ ఆ తర్వాత శివ కార్తికేయన్ తో ప్రిన్స్ సినిమా చేశాడు. ఆ సినిమా మాత్రం ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఇక రవితేజ తో కూడా మరోసారి ఒక మంచి కామెడీ ఎంటర్టైనర్ చేయాలని ఫిక్స్ అయ్యాడట అనుదీప్. ఈ సినిమాలో హీరోయిన్ గా త్రిషని తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఆల్రెడీ రవితేజతో కృష్ణ సినిమా చేసింది త్రిష. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మళ్లీ ఆ కాంబో రిపీట్ చేయాలని చూస్తున్నారు. అయితే త్రిష తెలుగు సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపట్లేదు. మరి రవితేజ సినిమా అయినా ఓకే చేస్తుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది.రవితేజ సినిమా అందులోనూ అనుదీప్ కెవి సినిమా కాబట్టి హీరోయిన్ పాత్రకు కూడా ప్రాధాన్యత ఉంటుంది. కథలో భాగమయ్యేలా కథానాయిక పాత్ర ఉంటే తప్పకుండా ఈ సినిమాకు త్రిష గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఈ సినిమాలో త్రిష చేయడం కుదరకపోతే మాత్రం తమన్నాని తీసుకోవాలని అనుకుంటున్నారట.

# నడుము అందాలతో మాయ చేస్తోన్న కృతి



కస్టడీ మూవీతో తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చిన అందాల భామ కృతి శెట్టికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. ఉప్పెన సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ మతి పోగొట్టే కలల రాకుమారిగా మారిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇన్ స్టాగ్రామ్ లో అమ్మడుకి ఫాలోయింగ్ కూడా పెరిగిపోయింది. ప్రస్తుతం కృతి శెట్టికి ఇన్ స్టాగ్రామ్ లో 5.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.ఈ కారణంగా ఆమె సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటో షేర్ చేసిన అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. కృతి శెట్టి అభిమానులు అయితే ఆమెని తమ ఏంజెల్ లా చూస్తారు. ఇలాంటి ఆదరణ అతి కొద్ది మంది హీరోయిన్స్ కి మాత్రమే దొరుకుతుంది. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలో వరుసగా హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. తరువాత కథల ఎంపికలో లోపల కారణంగా వరుస మూడు ఫ్లాప్ లు ఖాతాలో వేసుకుంది.తాజాగా నాగ చైతన్యతో చేసిన కస్టడీ మూవీకి కూడా నెగిటివ్ టాక్ వస్తోంది. కెరియర్ పరంగా కస్టడీ మూవీ తనకి హెల్ప్ అవుతుందని కృతి శెట్టి భావించింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో గట్టిగా పాల్గొని అన్ని విషయాలని షేర్చేసుకుంది. అలాగే ప్రమోషన్స్ ఈవెంట్స్ లో కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ తో అందరిని మెస్మరైజ్ చేసింది.

ట్రెడిషనల్ లుక్ లోనే దర్శనం ఇచ్చిన అందాల ప్రదర్శన చేస్తూ వీక్షకులకి నేత్రానందం అందించింది. తాజాగా ఈ అమ్మడు కస్టడీ ప్రమోషన్స్ సందర్భంగా ధరించిన కాస్ట్యూమ్స్ తో ట్రెడిషనల్ స్టైల్ లోనే ఉండే నడుము అందాలు కనిపించే విధంగా హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. పది గంటల్లో ఏకంగా 4.96 లక్షల మందికి పైగా ఈ ఫోటోలని లైక్ చేయడం విశేషం. ఈ ఫోటోలలో కృతి శెట్టి స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని వెడ్డింగ్ కాస్ట్యూమ్స్ లో మెస్మరైజ్ చేస్తోంది.ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. అతిలోక సుందరిలాంటి అందంతో మెరిసిపోతోన్న కృతి శెట్టిని కరెక్ట్ గా వాడుకుంటే ఆమెలో బెస్ట్ యాక్టర్ బయటకొస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. కథల ఎంపిక విషయంలో కాస్తా కేర్ తీసుకొని ముందుకి వెళ్లాలని కోరుకుంటున్నారు.

# కాజల్ అగర్వాల్.. ఆకలి తీర్చుకునేలా..



కాజల్ అగర్వాల్ పెళ్లికి ముందు వరకు రెగ్యులర్ హీరోయిన్ గా వరుస సినిమాలతో బిజీగా కనిపికచేది. కానీ.పెళ్లి అనంతరం ఆమె ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుంది. ఇప్పుడు ఆదాయంతో సంబంధం లేదు కాబట్టి.. ఇక నటిగా మరింత ఆకలి తీర్చుకునేలా కథలను సెర్చ్ చేస్తోంది. ఇప్పటివరకు పెద్ద సినిమాల్లో ఆమె హీరోయిన్ గా వావ్ అనే రేంజ్ లో హైలెట్ కాలేదు. కాబట్టి లేడి ఓరియెంటెడ్ సినిమాల్లో నటనకు స్కోప్ ఉన్న పవర్ఫుల్ కథలను సెలెక్ట్ చేసుకోవాలని అనుకుంటోంది. స్టార్ హీరో కొడుక్కి వార్నింగ్!! కొడుకు పుట్టిన అనంతరం ఆమె గ్లామరస్ ఆఫర్స్ వైపు పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదు.

ఇక పవర్ఫుల్ లేడి ఓరియెంటెడ్ ఆఫర్స్ వస్తే ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇక ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'సత్యభామ' గత వారం విడుదలైంది. కానీ, రెండవ భాగంలో ఉన్న కన్ఫ్యూజింగ్ సీన్ల వల్ల ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయింది. ఈ సినిమా డీసెంట్ కలెక్షన్స్ అందుకుంది. ఇక కాజల్ కూడా ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలతో అదృష్టాన్ని పరీక్షించిన హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. స్టార్ట్ చేసిన రామ్ విద్యాబాలన్, నయనతార వంటి హీరోయిన్లు తమ ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలతో భారీ విజయాలు సాధించినప్పటికీ, ఇటీవల సమంత, కీర్తి సురేష్ వంటి స్టార్ హీరోయిన్లు తీసుకున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆడకపోయాయి. ఉదాహరణకు, సమంత 'యశోద', కీర్తి సురేష్ 'గుడ్ లక్ సఖి' వంటి సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. ఈ హీరోయిన్లు 'ఓ బేబీ', 'మహానటి' వంటి విజయవంతమైన సినిమాలు చేసినప్పటికీ, ఆ చిత్రాల విజయానికి దర్శకులే ప్రధాన కారణం అని చెప్పాలి. ఈ సినిమాల కోసం హీరోయిన్లను చాలా ప్రమోట్ చేసినప్పటికీ, వారి సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు.

ఇప్పుడు కాజల్ అగర్వాల్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.ఇదిలా ఉండగా, చందిని చౌదరి, పాయల్ రాజ్‌పుత్, అనసూయ వంటి చాలా హీరోయిన్లు మరియు క్యారెక్టర్ ఆర్టిస్టులు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో అదృష్టాన్ని పరీక్షిస్తున్నారు. కానీ మంగళవారం వంటి విభిన్నమైన కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమాలను మినహాయిస్తే, వేరే చిత్రాలు పెద్దగా బాక్సాఫీస్ వద్ద పనిచేయడం లేదు. ఇలాంటి చిత్రాలు ఎప్పుడు విజయం సాధిస్తాయనే దానిపై సినీ వర్గాల్లో చాలా చర్చ జరుగుతోంది. ప్రముఖ హీరోయిన్లు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలను ఎంచుకోవాలి అంటే కాన్సెప్ట్ చాలా డిఫరెంట్ గా ఉండాలి. ఫీమేల్ సెంట్రిక్ సినిమాల విజయానికి కేవలం స్టార్ పవర్ మాత్రమే కాదు, బలమైన కథ, మంచి దర్శకత్వం కూడా అవసరం. ఈ నేపథ్యంలో, ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు కమర్షియల్ గా పెద్ద విజయం సాధిస్తేనే రాబోయే రోజుల్లో హీరోయిన్స్ కు అవకాశాలు పెరుగుతాయి. మరి కాజల్ అలాగే మిగతా నటీమణులు ఎలాంటి అడుగులు వేస్తారో చూడాలి.

# బాలీవుడ్‌లో బుజ్జి తల్లి బిజీ బిజీ



బాలీవుడ్‌లో బుజ్జి తల్లి బిజీ బిజీ

నాగ చైతన్యతో కలిసి 'తండేల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సాయి పల్లవి కొత్తగా తెలుగు సినిమాలకు కమిట్ కావడం లేదు. కోలీవుడ్‌లోనూ ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తుంది. కెరీర్ ఆరంభం నుంచి కూడా మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ వస్తున్న సాయి పల్లవి ఇప్పుడు కూడా అదే ఫార్మూలాని ఫాలో అవుతుంది. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలకు కమిట్ కావడం లేదు. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. ప్రస్తుతం సాయి పల్లవి దృష్టి మొత్తం బాలీవుడ్ సినిమాల ఉన్నట్లు తెలుస్తోంది. సాయి పల్లవి ప్రస్తుతం హిందీ రామాయణం సినిమాలో నటిస్తుంది. సీత పాత్ర కోసం సాయి పల్లవి బల్క్ డేట్లు ఇచ్చినట్లు సమాచారం అందుతోంది.

హిందీలో రామాయణం ప్రాజెక్ట్‌తో పాటు మరో సినిమాను సైతం సాయి పల్లవి కమిట్ అయింది. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ప్రకటించి చాలా కాలం అయినా జునైద్ ఖాన్ ఇతర ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటం వల్ల ఇన్నాళ్లు షూటింగ్ నత్త నడకన సాగింది. ఇటీవలే జునైద్ ఖాన్ నటించిన లవ్‌యాపా సినిమా విడుదలైంది. ఖుషీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. తమిళ్‌లో సూపర్ హిట్ అయిన సినిమాకు లవ్ యాపా రీమేక్. హిందీ ప్రేక్షకులు లవ్‌యాపా ను తిరస్కరించారు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ మాట్లాడుతూ... తన ప్రాజెక్ట్‌ల ఫెయిల్యూర్ కంటే లవ్ యాపా సినిమా ఫెయిల్యూర్ తనకు ఎక్కువ బాధను కలిగించిందని అన్నారు. అయితే ఆ సినిమాలో జునైద్ ఖాన్ నటనతో పాటు, స్క్రీన్ ప్రజెన్స్ బాగున్నట్లు అమీర్ ఖాన్ పేర్కొన్నాడు. అతడి ఫిల్మ్ కెరీర్ గురించి తనకు ఎలాంటి అనుమానం లేదని, భవిష్యత్తులో కచ్చితంగా మంచి స్టార్‌డం దక్కించుకుంటాడనే నమ్మకంను, విశ్వాసంను అమీర్ ఖాన్ వ్యక్తం చేశారు. కొడుకుపై తండ్రికి ఇలా నమ్మకం ఉండటం సహజం. ప్రస్తుతం జునైద్ చేస్తున్న సినిమాపై అందరిలోనూ అంచనాలు ఉన్నాయి.ఏ సినిమా చేసినా మినిమం హిట్‌ను సొంతం చేసుకుంటూ, తన నటనతో అందరినీ అలరిస్తున్న సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా కావడంతో జునైద్ ఖాన్ తదుపరి సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ఓవైపు సూర్యుని తాపం.. మరో వైపు రత్తాలు విరహం..!



ఎంతటివారైనా చూపు తిప్పుకోలేని అందం రాయ్ లక్ష్మీ. తెలుగులో కాంచనమాల కేబుల్ టీవీ సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమాలో ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోయారు. కానీ ఆ సినిమా ఫలితం అనుకున్నట్లుగా రాకపోవడంతో ఆమెకు తెలుగులో అవకాశాలు ఎక్కువగా రాలేదు. ఆతర్వాత రాఘవ లారెన్స్ కంచనలో మెరిసింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. దీంతో తెలుగులో కాకపోయినా దక్షిణాదిన చాలా సినిమాల్లో ఆమె అలరించారు.ఇక హీరోయిన్ గా పెద్దగా అవకాశాలు రాకపోవడంతో మధ్యలో ఐటెం సాంగ్స్ లోనూ మెరిశారు. చిరంజీవి పవన్ కళ్యాణ్ వంటి స్టార్ హీరోలతో ఆమె ఐటెం సాంగ్స్ లో ఆడిపాడారు. వాటిలో రత్తాలు సాంగ్ బాగా ఫేమస్ అయ్యింది. అప్పటి నుంచి ఆమెను అభిమానులు ముద్దుగా రత్తాలు అనికూడా పిలుస్తూ ఉంటారు.బాలీవుడ్ లోనూ ఆమె అదరగొట్టారు. అందాల ఆరబోత విషయంలో ఏ మాత్రం అభ్యంతరం చెప్పదు. బికినీల్లోనూ దర్శనమిస్తూ ఉంటుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఆమె షేర్ ఫోటోలకు కుర్రాళ్లకు పిచ్చెక్కిపోతూ ఉంటుంది.ఎక్కువగా క్లీవేజ్ షో ఉన్న ఫోటోలనే ఆమె షేర్ చేస్తూ ఉంటారు. అందుకే ఆమెకు ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ కూడా ఎక్కువే. ఆమెకు కేవలం ఇన్ స్టాలో 7.2 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె షేర్ చేసే ఫోటోలకు లైకుల వర్షం కామెంట్ల వరద కురుస్తూనే ఉంటుంది.తాజాగా ఆమె బికినీలో ఉన్న ఓ ఫోటోని షేర్ చేశారు. బ్లూ కలర్ బికినీ లో ఆమె అందం రెట్టింపు అయ్యింది. కళ్లకు గాగుల్స్ పెట్టి స్టైలిష్ లుక్ ఇచ్చారు. స్విమ్మింగ్ పూల్ పక్కన ఈ ఫోటో దిగడం విశేషం. క్లీవేజ్ సొగసులు కనపడేలా బికినీ వేసి ఊరిస్తోంది. ఇక ఆమె ఫోటో చూసి తట్టుకోవడం మా వల్ల కాదంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO